తెలంగాణ పేపర్

తెలుగు దినపత్రిక

మీడియాకు అనుమతి నిరాకరణ.. కంచన్‌బాగ్ పోలీసుల తీరుపై విమర్శలు

హైదరాబాద్ : తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ మరియు ఖీ ప్రవీణ్ కుమార్ను, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్కు తరలించిన నేపథ్యంలో, అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులకు పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీస్ స్టేషన్ ప్రధాన గేటుకు తాళం వేసి, మీడియా సిబ్బందిని లోపలికి అనుమతించకుండా అడ్డుకోవడం జరిగింది.
అదే సమయంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కూడా స్టేషన్లోకి వెళ్లనివ్వకపోవడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వర్తించేందుకు వచ్చిన మీడియాను అడ్డుకోవడం సరైంది కాదని పలువురు మీడియా ప్రతినిధులు అభిప్రాయపడగా, ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల తీరు పట్ల కార్యకర్తలు ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలు చేసారు.

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 230 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | శుక్రవారం, జులై 03, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

పదేళ్లలో ఇండియాలో 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులకు జపాన్‌తో ఒప్పందం..

120 ఒప్పందాలు.. వెల్లడించిన మోదీ



న్యూ ఢిల్లీ, ఇండియా–జపాన్ మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు మెరుగుపడనున్నాయి. ఈ మేరకు రాబోయే పదేళ్లలో ఇరు దేశాల మధ్య 10 ట్రిలియన్ యెన్ల (దాదాపు 6 లక్షల కోట్ల రూపాయలు) పెట్టుబడులు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని సనాయె తకాచి ఇండియాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రధాని మోదీతో ఢిల్లీలో భేటీ అయ్యారు. అక్కడి హైదరాబాద్ భవన్‌లో మోదీ, సనాయే తకైచి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య అంశాలకు సంబంధించి 120 వరకు ఒప్పందాలు కుదిరాయి.దీనిలో భాగంగా రాబోయే పదేళ్లలో రెండు దేశాల మధ్య 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులకు అవకాశం ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం జపాన్ కంపెనీలు ఇండియాలో తమ పెట్టుబడులను పెంచుకుంటాయి. ఇండియాలో పని చేస్తున్న కంపెనీలు తమ పెట్టుబడుల్ని పెంచుకుంటాయి. కొత్త కంపెనీలు కూడా వస్తాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. “ఇండియా–జపాన్ మధ్య భాగస్వామ్యం నెమ్మదిగా బలపడుతోంది. ఏడాది కాలంగా రెండు దేశాల మధ్య వ్యాపారాలకు సంబంధించి 120 ఒప్పందాలు కుదిరాయి. ఇండియాలోకి 10 బిలియన్ డాలర్ల జపాన్ పెట్టుబడులు వస్తాయి. ఈ రోజు కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా మరిన్ని పెట్టుబడులకు అవకాశం ఉంది. రాబోయే పదేళ్లలో జపాన్ నుంచి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా లక్ష్యం. భారత్ నిత్యం తీసుకొస్తున్న సంస్కరణలు పెట్టుబడుల్ని తీసుకొస్తున్నాయి. వ్యాపార అవకాశాల్ని వృద్ధి చేస్తున్నాయి. జపాన్ కంపెనీలు కూడా లబ్ధి పొందుతున్నాయి.జపాన్ ప్రధాని తకైచి భారత పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య అధ్యాయం మొదలవుతోంది. ఇండియా, జపాన్‌లు ప్రపంచంలోనే అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థలు. స్వేచ్ఛ, సమృద్ధి, ఇండో–పసిఫిక్ రూల్స్ ఆధారిత విధానాలు మా ప్రాధాన్యం. ఈ రోజు ఎన్నో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాం. సాంకేతిక అంశాల్లో భాగస్వామ్యం రెండుదేశాల మధ్య బలమైన సహకారానికి పునాదివేస్తుందని నేను, తకైచి నమ్ముతున్నాం” అంటూ మోదీ వ్యాఖ్యానించారు. బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, న్యూక్లియర్ ఎనర్జీ వంటి వాటిలో కూడా సహకారం అందించుకుంటామని మోదీ అన్నారు.

వారెవ్వా మీ డ్రామాలు బిగ్ బాస్ షో ను తలపిస్తోంది
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్ : గురువారం హైదరాబాద్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లనూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు,

బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ప్రతి వారం ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారని వ్యాఖ్యానించారు.

అబద్దాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే. అయినా తెలంగాణ ప్రజలేమైనా ఎడ్డోళ్లనుకుంటున్నారా? మిమ్ములిద్దర్ని చూసిన నవ్వుకుంటున్నారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో డేట్, టైం,వేదిక ఫిక్స్ చేస్తాం. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి,అక్రమాలపైనా చర్చిద్దాం రండని అన్నారు.

ప్రజల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు సిద్దమా, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం రెడీ. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం రండి. మీరు ఇట్లనే డ్రామాలాడితే జనం ఫీ కొట్టడం ఖాయం. ఈ రాజకీయ బిగ్ బాస్ షోలో ప్రజలు డబుల్ ఎలిమినేషన్ కోరుకుంటున్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షిస్తున్నారని అయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

అయోధ్య పై నబీన్ మాట్లాడరేం: పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

హైదరాబాద్ : అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదుబీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా ఎందుకు పట్టించుకోవడం లేదు, అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం బీజేపీ ముక్త్ భారత్‌ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ. గతంలో సీఎం రేవంత్ అన్నట్లుగా రాష్ట్రంలో 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందన్నారు. బీజేపీ ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తెలంగాణలో కాంగ్రెస్ ను ఓడించలేదని ధీమా వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ఎంత రెచ్చగొట్టాలనుకున్నా ఇక్కడి ప్రజలు సంయమనం పాటిస్తారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్ని తీర్చడానికే ప్రభుత్వం నానా తంటాలు పడుతుంటే, కొత్తగా వీబీ జీరామ్‌జీ పేరిట కేంద్రం కొత్తగా భారం మోపడం సరికాదన్నారు. మూసీ ఆధునికీకరణ తొలి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7వేల కోట్లని, అందులో లక్షల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కాగా,యాదగిరిగుట్టను గొప్పగా తీర్చిదిద్దాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అని, ఆ నేపథ్యంలోనే పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా కొందరు



వ్యక్తులు, నిష్ణాతులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేశారని తెలిపారు. దాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదన్నారు.

గురుకుల టెండర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం – నేతల అరెస్ట్.. టెన్షన్...



హైదరాబాద్, జూలై 2: తెలంగాణలో గురుకులాల టెండర్ల విషయంలో రాజకీయ రగడ రాజుకుంది. ఇందులో భారీ అక్రమాలు జరిగాయని చాలా రోజుల నుంచి బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది వాటితో ఇతర కుంభకోణాలపై కూడా చర్చిద్దామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేశారు. దీనికి ప్రెస్‌క్లబ్‌ను వేదికగా చేసుకున్నారు. అయితే ఈ ఉదయం గన్ పార్క్ వద్దకు చేరుకున్న మంత్రులు చర్చకు తాము సిద్ధమని అయికే కేసీఆర్, హరీష్, కేటీఆర్ రావాలని సూచించారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దే చర్చిద్దామని ప్రతిసవాల్ చేశారు. అక్కడకు బయల్దేరిన హరీష్ సహా కీలక నేతలను పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో అప్పులు, అభివృద్ధి, కుంభకోణాల చుట్టే రాజకీయం తీరుగుతోంది. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిలో అవినీతి రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. దీనికి కాంగ్రెస్ కౌంటర్ ఇస్తూ వచ్చింది. బ్రోకర్లకు, డ్రగ్స్ సప్లయర్స్‌కు టెండర్లు కట్టబెట్టారని, తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎక్కడైనా చర్చకు సిద్ధమని, ముఖ్యమంత్రి వస్తారా అని సవాల్ చేశారు బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్. దీనికి కాంగ్రెస్ నుంచి కూడా అదే స్థాయిలో కౌంటర్ వచ్చింది. కాంగ్రెస్ లీడర్ బల్మూరి వెంకట్ సవాల్ స్వీకరించారు. ప్రెస్‌క్లబ్‌లో చర్చకు రావాలని అన్నారు. అందుకు ప్రవీణ్ కుమార్ సిద్ధమయ్యారు. అయితే ఈ చర్చకు ప్రవీణ్ వస్తే కుదరని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులో ఒకరు రావాలని కాంగ్రెస్ నుంచి డిమాండ్ వచ్చింది. వారు ఎక్కడైనా ప్లేస్ చెబితే తాము చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ మంత్రులు రెడీ అయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ గన్‌పార్క్ వద్దకు వెళ్లి నివాళి అర్పించి బైఠాయించారు. బీఆర్ఎస్ నేతలు ఎప్పుడు ఎక్కడకు పిలిస్తే తాము అక్కడకు వస్తామని అన్నారు. అప్పటికే తెలంగాణ భవన్‌లో రెడీగా ఉన్న కేటీఆర్, హరీష్, ప్రవీణ్‌కుమార్ గన్ పార్క్ వద్దే చర్చిద్దామని అన్నారు. మంత్రుల యాక్షన్‌కు రియాక్షన్‌గా వెంటనే హరీష్, ప్రవీణ్ కుమార్ తమ కారులో గన్‌పార్క్ వద్దకు బయల్దేరారు. గురుకులాల టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని వాటిని మంత్రుల ముందు పెట్టి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని పేర్కొన్నారు. అయితే హరీష్, ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు తెలంగాణ భవన్ గేటు దాటక ముందే అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతలు మంత్రులు ఉండే ప్రాంతానికి వెళ్తే శాంతి భద్రతల ఇష్యూ వస్తుందని అందుకే వెళ్లనివ్వబోమని స్పష్టం చేశారు. అయితే తమను మంత్రులే ఆహ్వానించారని, పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదని మండిపడ్డారు. అయినా పోలీసులు వారి కాన్వాయ్‌ను ముందుకు కదిలేందుకు అనుమతి ఇవ్వలేదు. కారులో ఉంటూనే గన్‌పార్క్ వద్ద ఉన్న మంత్రులు అజారుద్దీ, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కు హరీష్‌రావు ఫోన్ చేశారు. వాళ్లెవరూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆ విషయాన్ని మీడియాకు వివరించారు. మంత్రులు సవాల్ చేసి వెనుక నుంచి పోలీసులను అడ్డం పెట్టుకొని తప్పించుకొని పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారికి నిజంగానే తప్పు చేయలేదని కాన్ఫిడెన్స్ ఉంటే తమకు అనుమతి ఇవ్వాలని సవాల్ చేశారు. వాహనాలను వదలకపోవడంతో హరీష్ రావు కారు దిగి కాలినడకన వెళ్లేందుకు యత్నించారు. ఆయన్ని మిగతా నేతలు అనుసరించే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే పోలీసులు అలర్ట్ అయ్యారు. హరీష్‌రావుతోపాటు మిగతా నేతలను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి తరలించేశారు. ఈ క్రమంలో వారిని తరలించే వాహనాలను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంకో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదుపులోకి తీసుకున్న తర్వాత హరీష్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. మంత్రుల వద్ద విషయం లేదని అందుకే పోలీసులను అడ్డం పెట్టుకొని పారిపోయారని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారని, అయినా సరే దీన్ని ఇక్కడితే వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు. వారి అవినీతి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

పారిపోయారన్న కేటీఆర్: తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది.ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం ‘బిగ్ బాస్’ షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ‘డబుల్ ఎలిమినేషన్’ తప్పదని, రాష్ట్రంలో ‘డబుల్ ఇంజిన్’ సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారుతెలంగాణ అప్పులు, అవినీతి అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న సవాళ్ల రాజకీయం ఇంకా సద్దుమణగలేదు. చాలా సార్లు ఇలాంటి సవాళ్లు చేసి తప్పించుకొని పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సవాళ్లు చేసి పోరిపోయిన ప్రభుత్వం దీన్నిపై అసెంబ్లీలోనైనా చర్చించాలని డిమాండ్ చేశారు. అక్కడైతే స్పీకర్ వాళ్లకు రక్షణగా ఉంటారని అన్నారు. తమకు ఎలాంటి అడ్డంకులు లేకుండా గంట మైకు ఇచ్చి వారు ఎన్ని గంటలైనా మాట్లాడుకోవచ్చని అన్నారు. సవాల్ చేసింది వారేనని, పారిపోయింది కూడా వారేనని అన్నారు.తెలంగాణను అప్పుల్లో ముంచి ప్రభుత్వాన్ని అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దీనిపై ఎక్కడైనా చర్చకు కేసీఆర్ వస్తే సిద్ధమని సవాల్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము కూడా సిద్ధమని ప్రకటించారు. టైం, ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము చేసినవి, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవి చర్చిద్దామని అన్నారు. అయితే దీనికి స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కేటీఆర్‌తో చర్చించేందుకు తాను సిద్ధమని వెల్లడించారు. ఎక్కడో ఎందుకు తెలంగాణ భవన్‌కే వస్తానని కూడా ప్రకటించారు. గురువారం ఉదయం 11 గంటలకు చర్చిద్దామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్‌ను సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయమే కేటీఆర్, హరీష్‌రావు లెక్కలతో తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఇంతలో గన్‌పార్క్ వద్దకు చర్చకు రమ్మని మంత్రులు పిలవడంతో హరీష్‌రావు అక్కడకు వెళ్లారు. కానీ కేటీఆర్ మాత్రం జూపల్లి కోసం ఎదురు చూశారు. పన్నెండున్నర దాటిన జూపల్లి రాకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ మీడియా ముందుకు వచ్చారు. మంత్రి కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి శాలువా కూడా రెడీ చేశామని, యినా ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. అప్పులు అభివృద్ధిపై చర్చిద్దామని సవాల్ చేసి వస్తానని చెప్పిన మంత్రి పారిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మంత్రులకు, ముఖ్యమంత్రికి ఇదొక అలవాటుగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు తాము స్పందిస్తే మధ్యలో మంత్రి జూపల్లి జోక్యం చేసుకున్నారని, సరే ఆయనైనా వస్తారని అనుకుంటే తోకముడిచారని కేటీఆర్ మండిపడ్డారు. తనకు తానుగానే తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పారని, ఇప్పుడు గన్ పార్క్ అంటూ మాట మార్చారని చెప్పారు. అక్కడకు వెళ్తే చార్మినార్ అంటారని ఎద్దేవా చేశారు. ఎక్కడికైనా తాము బయల్దేరితే తెలంగాణ భవన్ దాటక ముందే అరెస్టు చేస్తున్నారని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని డ్రామా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు జూపల్లికి తన శాఖలో ఏ జరుగుతుందో తెలియదని, ముఖ్యమంత్రి, ఆయన మధ్య జరిగిన పంచాయితీకి ఒక అధికారి ఉద్యోగం వదిలి వెళ్లిపోయారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు చర్చకు వస్తానని చెప్పి పారిపోయారని అన్నారు. అసమర్థుడి జీవన యాత్రలా సీఎం రేవంత్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మించామని, దాని కంటే ఒక్క ఇంటినైనా నిర్మిస్తే దేనికైనా సిద్ధమని ప్రకటించారు.

తెలంగాణ పవర్

సంపాదకీయం

శుక్రవారం, జులై 03, 2026

అటు మణిపూర్..ఇటు బెంగాల్

మణిపూర్ సమస్య గత మూడేళ్లుగా జాతీయ చర్చల్లో ముందు వరుసలో ఉంది. మీడియా దానిని విస్తృతంగా కవర్ చేసి, కేంద్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు అనేక కోణాల నుంచి ప్రచారం చేసింది. అయితే ఇప్పుడు ఆ ప్రస్తావన దాదాపు మాయమైంది. ఇది యాదృచ్ఛికం కాదు. భద్రతా దళాలు నిరంతరంగా ఉగ్రవాద ఏరివేత కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, మీడియా ఆ సాధనలను నిశ్శబ్దంగా వదిలేసింది. ఇది మీడియా కవరేజ్‌లో ఉన్న ఎంపికాత్మక విధానాన్ని స్పష్టం చేస్తుంది.మొదట్లో మణిపూర్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలు, జాతి ఉద్రిక్తతలు, స్థానభ్రంశం చెందిన కుటుంబాల కథనాలు రోజూ మీడియాలో నిండి ఉండేవి. కేంద్ర ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోలేదని, శాంతి ప్రక్రియ విఫలమైందని విమర్శలు వెల్లువెత్తాయి. ఇది రాజకీయ వ్యూహంగా మారి, ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు ఉపయోగపడింది. ఇప్పుడు పరిస్థితి మారింది. భద్రతా దళాలు సమర్థవంతంగా పని చేస్తున్నప్పటికీ, ఆ వార్తలు ప్రధాన మీడియాలో కనిపించడం లేదు. ఇది "వార్తలు ఎప్పుడు ముఖ్యం అవుతాయి?" అనే ప్రశ్నను లేవనెత్తుతుంది. హింస తగ్గినప్పుడు లేదా ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకున్నప్పుడు కవరేజ్ తగ్గడం సాధారణం కాదు. ఇది మీడియా యొక్క ఎంపికాత్మక విధానాన్ని, రాజకీయ వ్యూహాలను ప్రతిబింబిస్తుంది.మణిపూర్‌లో ఉగ్రవాద ఏరివేత పూర్తి స్థాయిలో కొనసాగుతోంది. ఇటీవల మణిపూర్ పోలీస్, కేంద్ర సాయుధ బలగాలు (సీఆర్పీఎఫ్, కోబ్రా, ఆర్ఏఎఫ్, అస్సాం రైఫిల్స్) కలిసి ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, కాక్‌చింగ్, బిష్ణుపూర్ తదితర ప్రాంతాల్లో ఉగ్రవాదుల హైడౌట్లపై దాడులు, శోధన కార్యకలాపాలు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 86 ఆయుధాలు, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, యుద్ధ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఇది ఉగ్రవాదుల సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీసే చర్య. ఇటువంటి ఆపరేషన్లు కేవలం ఒక్కసారి కాక, నిరంతరంగా జరుగుతున్నాయి. ఇవి రాష్ట్రంలో శాంతి, భద్రతను పునరుద్ధరించేందుకు కీలకం. ఇంతటి సాధనలు ఉన్నప్పటికీ మీడియా దృష్టి మరలలేదు. ఉగ్రవాదులు ఇంకా మణిపూర్ వాసులను భయపెట్టడం, అశాంతి సృష్టించడం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కుకీ సముదాయం మీద దాడులు, బెదిరింపులు నివేదించబడుతున్నాయి. ఇది రాష్ట్రంలోని సాధారణ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తోంది. ఉగ్రవాదులు ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచి ఉంచడం, దాడులు చేయడం ద్వారా శాంతి ప్రక్రియకు అడ్డంకి కలిగిస్తున్నారు. భద్రతా దళాలు ఈ ముప్పును తట్టుకోవడానికి, ఉగ్రవాదులను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. కానీ ఇది ఒక్కటే సరిపోదు. రాజకీయ సంవాదం, సమస్యయం కూడా అవసరం.మణిపూర్ సమస్య మూలాలు జాతి ఉద్రిక్తతలు, భూమి, ఎస్టీ హోదా వంటి సమస్యలలో ఉన్నాయి. రెండు వర్గాల మధ్య హింస జరిగింది. దీనిలో ఉగ్రవాద సంస్థలు రెండు వైపుల నుంచి కూడా పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలను మోహరించి, ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలి ఆయుధ స్వాధీనాలు ఈ ప్రయత్నాల సాఫల్యాన్ని చూపుతున్నాయి. మరోవైపు, మీడియా ప్రారంభంలో హింసను, ప్రభుత్వ వైఫల్యాలను హైలైట్ చేసింది. ఇప్పుడు భద్రతా దళాల సాధనలు, ఉగ్రవాదులపై ఏరివేతలు జరుగుతున్నప్పటికీ నిశ్శబ్దం పాటిస్తోంది. నిజమైన శాంతి కోసం భద్రతా చర్యలతో పాటు రాజకీయ పరిష్కారం, ఇరు వర్గాల మధ్య విశ్వాసం పెంపు అవసరం. మణిపూర్‌లో శాంతి సాధించడం సులభం కాదు. కానీ భద్రతా దళాలు నిరంతరం కృషి చేస్తున్నాయి. మరో వైపు శ్చిమ బెంగాల్‌లో మే నెలలో బాధ్యతలు స్వీకరించిన నువేందు అధికారి రెండు నెలల్లోనే సరిహద్దు భద్రత, చొరబాటుదారుల సమస్యపై దృష్టి సారించారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఒక సంక్లిష్ట సమస్య పరిష్కారానికి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చే అక్రమ వలసలను అరికట్టడం, ఇప్పటికే ఉన్నవారిని గుర్తించి తరలించడం ఈ చర్యల్లో ముఖ్యాంశాలు.బంగ్లాదేశ్ సరిహద్దులో బీఎస్ఎఫ్ బలగాలు బలోపేతం చేయడం, 50 కిలోమీటర్ల పరిధిలో వారికి మరిన్ని అధికారాలు ఇవ్వడం, అవసరమైతే కాల్పులకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో బంగ్లాదేశ్ బార్డర్ గార్డ్స్ నుంచి వచ్చే ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ప్రభుత్వ వాదన ప్రకారం చొరబాట్లు గణనీయంగా తగ్గాయి. అదనంగా బీఎస్ఎఫ్‌కు 142 ఎకరాల భూమి కేటాయించడం, ఫెన్సింగ్ పనులు ప్రారంభించడం వంటి అంశాలు సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయి. త్రిపురలో ఇప్పటికే ఫెన్సింగ్ జరుగుతుండగా, బెంగాల్‌లో కూడా ఇలాంటి చర్యలు వేగవంతం అవుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ఈ సమస్యపై సడలింపు చూపిందని, అధికారులు కూడా నిర్లక్ష్యం చేశారని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ విధానం మారింది. సంక్షేమ పథకాలు నిజమైన పౌరులకు మాత్రమే అందేలా చూస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టించే నెట్‌వర్క్‌లను ఛేదించడం, ఉగ్రవాద సంబంధాలను గుర్తించడం వంటి చర్యలు కూడా భాగం. ఈ చర్యలు సరిహద్దు రాష్ట్రాలలో భద్రతను మెరుగుపరచడానికి, వనరులను స్థానికులకు మళ్లించడానికి ఉద్దేశించినవి. అస్సాం, త్రిపురలో ఇప్పటికే ఇలాంటి ఏరివేతలు జరుగుతున్న నేపథ్యంలో బెంగాల్‌లో కూడా వేగం పుంజుకుంది. బంగ్లాదేశ్ వైపు నుంచి హెచ్చరికలు కూడా ఉన్నాయి.మొత్తంమీద, భద్రతా దృక్పథం నుంచి ఇది సానుకూల మార్పుగా కనిపిస్తోంది. అయితే విజయం సాధించాలంటే న్యాయబద్ధమైన ధృవీకరణ, దౌత్య సంబంధాలు, స్థానికుల మద్దతు అవసరం. ఇలాంటి విధానాలు ఇతర సరిహద్దు రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారవచ్చు,

- ఎడిటర్

బీజేపీలో నెక్స్ జన్ లీడర్ షిప్...

న్యూఢిల్లీ, జూలై 2, (న్యూస్ పల్స్) భారతీయ జనతా పార్టీ లో ఊహించని రీతిలో సమూల ప్రక్షాళనకు తెరలేచింది. కేవలం కేంద్ర మంత్రివర్గంలోనే కాదు.. అటు పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ పెను మార్పులు తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ద్వయం గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోదీ, అమిత్ షాల తర్వాత ఢిల్లీ బీజేపీలో అత్యంత శక్తివంతమైన చక్రం తిప్పుతున్న జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, టికెట్ల కేటాయింపులను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాతృ సంస్థకు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.బీఎల్ సంతోష్ ను మార్చడం కేవలం ఒక వ్యక్తిని మార్చడం కాదు, ఇది రాబోయే 15-20 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీజేపీ వేస్తున్న ఒక చారిత్రాత్మక అడుగు. ప్రస్తుతం 70 ఏళ్ల వయస్సుకు చేరువవుతున్న సీనియర్ నేతల స్థానంలో, సాంకేతికతపై పట్టు ఉండి, మారుతున్న యువ భారతదేశ ఓటర్ల నాడిని పట్టుకోగల నెక్స్ట్ జనరేషన్ లీడర్లను కీలక స్థానాల్లో కూర్చోబెట్టాలని మోదీ-షా భావిస్తున్నారు. పార్టీని తదుపరి తరానికి సజావుగా పాస్ చేసే ప్రక్రియలో భాగంగానే ఈ సంస్థాగత శస్త్రచికిత్సకు శ్రీకారం చుట్టారని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ కోటా నుండి వచ్చి బీజేపీ జాతీయ సంఘటనా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బీఎల్ సంతోష్.. పార్టీలో అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. అయితే, గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో యడియూరప్ప లాంటి మాస్ లీడర్లను కాదని ఆయన అనుసరించిన కొన్ని క్షేత్రస్థాయి వ్యూహాలు పార్టీని ఘోరంగా దెబ్బతీశాయనే అసంతృప్తి అధిష్ఠానంలో బలంగా నాటుకుపోయింది. సౌత్ ఇండియాలో బిగ్గెస్ట్ గేట్‌వే అయిన కర్ణాటకను చేజార్చుకోవడం, అలాగే కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో టికెట్ల పంపిణీలో లోపాలు ఉండటం వల్లే పార్టీ ఆశించిన మెజారిటీని సొంతంగా సాధించలేకపోయిందనే ఇంటెలిజెన్స్ నివేదికలు మోదీ-షాలకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్‌లో సరికొత్త రక్తాన్ని ఎక్కించక తప్పదని ఢిల్లీ పెద్దలు డిసైడ్ అయ్యారు. బీజేపీ లేదా సంఘ్ పరివార్ వ్యూహాల్లో జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి అత్యంత శక్తివంతమైనది. ఈ స్థానంలో ఉన్న వ్యక్తి నేరుగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి, బీజేపీ అధినాయకత్వానికి మధ్య ఒక బలమైన వంతెనలా పనిచేస్తారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి కంటే కూడా అంతర్గత నియామకాలు, క్రమశిక్షణ చర్యలు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌ల నివేదికలపై ఈ పదవిలో ఉన్న వ్యక్తికే ఎక్కువ పట్టు ఉంటుంది. గతంలో కుశభావ్ ఠాక్రే, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా, ఆ తర్వాత సంజయ్ జోషి, రామ్ లాల్ వంటి దిగ్గజాలు పనిచేసిన ఈ స్థానంలో మార్పు జరుగుతోందంటే.. పార్టీ సిద్ధాంత పరంగా, శైలి పరంగా చాలా పెద్ద మలుపు తిరగబోతోందని అర్థం. ఇటీవలి కాలంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ తదితర ప్రముఖులు చేసిన కొన్ని వ్యాఖ్యలు, బీజేపీ అంతర్గత అంశాలపై విమర్శలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు , బీజేపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. బీఎల్ సంతోష్ హయాంలో సంఘ్‌కు, పార్టీకి మధ్య ఒక విధమైన కోల్డ్ వార్ నడిచిందనే ప్రచారం కూడా ఉంది. ఇప్పుడు సంతోష్‌ను తిరిగి ఆర్ఎస్ఎస్‌కు పంపి, ఇరు వర్గాలకు ఆమోదయోగ్యుడైన సరికొత్త, సౌమ్యుడైన వ్యూహకర్తను ఆ స్థానంలో పెట్టడం ద్వారా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను మళ్లీ ఎన్నికల పోరాటాల్లో యాక్టివ్ చేయాలని మోదీ భావిస్తున్నారు. మొత్తానికి మోదీ 3.0 ప్రభుత్వ హయాంలో అటు కేబినెట్, ఇటు పార్టీ ఐడెంటిటీని పూర్తిగా మార్చేసే లాంగ్ టర్మ్ ప్లాన్ అమలవుతోంది కీలకమైన ప్రధాన కార్యదర్శుల మార్పుల ద్వారా సరికొత్త టీమ్ మోదీ రూపుదిద్దుకోనుంది. పాత సంకెళ్లను తెంచుకుని, కేవలం పనితీరు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ బీజేపీ చేయబోతున్న ఈ మహా ప్రక్షాళన.. మిగిలిన రాజకీయ పార్టీలకు కూడా ఒక పెద్ద సంకేతాన్ని పంపుతోంది.

దివ్యాంగులకు మొబిలిటీ పరికరాలు అందజేత

- మోబిస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

పెద్దాపురం, జులై 2 , 2026: దివ్యాంగుల సాధికారత లక్ష్యంగా హ్యుందాయ్ మోబిస్ సీఎస్ఆర్ విభాగం 'మోబిస్ ఇండియా ఫౌండేషన్' కాకినాడలో వీల్‌చైర్లు వాడుతున్న 42 మందికి వ్యక్తిగత మొబిలిటీ పరికరాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల స్వయంప్రతివత్తికి, సమాన అవకాశాలకు మొబిలిటీ ఒక ముఖ్యమైన సాధనం అన్నారు. దివ్యాంగుల యాక్సెసిబిలిటీని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నందుకు మోబిస్ ఇండియా ఫౌండేషన్, నియోమోషన్ సంస్థలను అభినందించారు. ఈ వ్యక్తిగత మొబిలిటీ పరికరాలు లబ్ధిదారులు విద్య, జీవనోపాధి, సామాజిక జీవితంలో మరింత చురుగ్గా పాల్గొనేలా చేయడమే కాకుండా, ఒక సమ్మిళిత, సులభతరమైన సమాజాన్ని నిర్మించాలనే మన ఉమ్మడి ఆశయానికి బలం చేకూరుస్తాయని తెలిపారు.

ఈ సందర్భంగా మోబిస్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ హెడ్ నరసింహన్ రామస్వామి మాట్లాడుతూ డిజబిలిటీ ప్రైడ్ మంత్ ప్రారంభమవుతున్న తరుణంలో మా మొబిలిటీ అసిస్టెన్స్ కాకినాడకు విస్తరించడం ద్వారా దివ్యాంగుల స్వయంప్రతిపత్తిని చాటి చెప్పేందుకు గర్విస్తున్నామన్నారు. 'యాక్సెసిబిలిటీ ఉ ఫ్రీడమ్ - ఎంపవరింగ్ వీల్‌చైర్ యూజర్స్ విత్ మొబిలిటీ అసిస్టివ్ డివైసెస్' అనే చొరవలో భాగంగా ఇచ్చారు. ఐఐటీ మద్రాస్, ఇంక్యుబేటెడ్ అసిస్టివ్ టెక్నాలజీ కంపెనీ 'నియోమోషన్' ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉన్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో 48 మందికి ఈ మొబిలిటీ పరికరాలను ఇదివరకే పంపిణీ చేశారు. కాకినాడలో జరిగిన ఈ పంపిణీతో దేశవ్యాప్తంగా మూడో దశను, ఆంధ్రప్రదేశ్‌లో రెండో దశను సూచిస్తుంది. ఈ రెండు దశల ద్వారా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మొత్తం 90 మంది వీల్‌చైర్ వినియోగదారులకు వీటిని అందజేశారు.





రూ. 6.3 కోట్ల భారీ మొబిలిటీ సాధికారత ప్రాజెక్ట్‌లో ఒక భాగం. దీని ద్వారా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఉన్న 600 మంది వీల్‌చైర్ వినియోగదారులకు 'నియోఫ్లై' వీల్‌చైర్లు, 'నియోబోల్ట్' మోటార్ అటాచ్‌మెంట్‌లు అందనున్నాయి. వికలాంగులు ఇళ్ల లోపల, వెలుపల సురక్షితంగా, తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చు. లబ్ధిదారులలో ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత 'నియోఫ్లై' వీల్‌చైర్ అందించారు. దీనిని కూర్చునే విధానం, సౌకర్యం, సులువుగా కదలడాన్ని మెరుగుపరిచేలా పలు రకాల కస్టమైజేషన్ ఆప్షన్లతో రూపొందించారు. ఈ కార్యక్రమంలో జనసేన డీసీసీ తుమ్మల బాబు, కాకినాడ జిల్లా ఏడీ శ్రీనివాస్, అంతర్జాతీయంగా రైఫిల్ షూటర్ శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు

అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించండి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 02 తెలంగాణ పవర్ : ఏజెన్సీ ప్రాంతంలోని శాసనసభ నియోజకవర్గాల్లో అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆదివాసీ, గిరిజన ప్రాంత శాసనసభ్యులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కోరారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసనసభ్యుల బృందం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి ని కలిసి ఆ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిరగిరిజల వికాసం పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఐటీడీఏలను మరింత బలోపేతం చేయడంతో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలని



కోరారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ అశ్వరావుపేట,పాయం వెంకటేశ్వర్లు పినపాక, కోరం కనకయ్య ఇల్లందు,తెల్లం వెంకట్రావు భద్రాచలం,వెడ్మ బొజ్జు ఖానాపూర్, ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహమ్మద్ అజారుద్దీన్, కూడా ఉన్నారు.



ఈ రోజు ప్రెస్ అకాడమీ కార్యాలయం లో నేటినిజం పత్రిక ప్రచురించిన "ఆలోచన ఆవిష్కరణ" పుస్తకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి.
చిత్రములో శ్రీమతి. బైసా వీణాదాస్, బైసా దేవదాస్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, టుడే ఫ్రీడమ్ ఎడిటర్ ఆజం ఖాన్

ప్రభుత్వ పాఠశాలల్లో 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో34 వేల మంది విద్యార్థుల నమోదును పెంచే లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) కార్యాలయంలో జీరో నమోదు, అంతకంటే తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత పాఠశాలలు వెంటనే డ్రాప్‌బాక్స్‌లో స్వీకరించి సకాలంలో క్లియర్ చేయాలని ఆదేశించారు. డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

నిబంధనలు పాటించని, సహకరించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పాఠశాలలకు వివరణ కోరుతూ చర్యలు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఉపాధ్యాయులందరూ ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు లేదా "ఆన్ డ్యూటీ" నమోదును తప్పనిసరిగా చేయాలని, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల దరఖాస్తులను సంబంధిత అధికారులు తక్షణమే ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయాలని సూచించారు.

ఎఫ్ఆర్ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, హాజరు నమోదులో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారి మల్లేష్ గౌడ్ ,మండల విద్యాధికారులు, సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిత పార్టీకి బీఆర్ఎస్ బ్రేకులు!



హైదరాబాద్, జూలై 2, (న్యూస్ పల్స్) తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన రాజకీయ సమరం మొదలైంది. ఒకప్పుడు రాష్ట్ర గమనాన్ని మార్చిన టీఆర్ఎస్ అనే మూడక్షరాల పేరు ఇప్పుడు మళ్లీ తెరపైకి రావడమే కాకుండా, తీవ్ర ఉత్కంఠకు కేంద్ర బిందువుగా మారింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరాల సుడిగుండంలో చిక్కుకుంది.భారత రాష్ట్ర సమితి నుంచి గతేడాది సెప్టెంబరు 2న కవిత సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత కవిత తన రాజకీయ భవిష్యత్తు కోసం సొంతంగా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 25న ఆమె అధికారికంగా సరికొత్త ప్రాంతీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ పార్టీ ఆవిర్భవించిందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఈసీఐ నిబంధనల ప్రకారం.. తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జగృతి, తెలంగాణ ప్రజా శక్తి అనే ఐదు పేర్లను ప్రతిపాదించగా, అందులో 'తెలంగాణ రక్షణ సేన' పేరును పరిశీలనకు తీసుకుంటూ ఏప్రిల్ 30న ఈసీ ప్రాథమిక ఆమోదం తెలిపింది. ఈ పార్టీకి సంక్షిప్త నామంగా 'ఖీూ' అని నిర్ణయించడంతో ఒక్కసారిగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి.తెలంగాణ రక్షణ సేన పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి భారీ ఎత్తున అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ పేరును కవిత పార్టీకి కేటాయించవద్దంటూ దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. ఈ అభ్యంతరాలలో అత్యధిక భాగం బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య శ్రేణులు, వారి అనుచరుల నుంచే వెల్లినట్లు తెలుస్తోంది. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని 'తెలంగాణ రాష్ట్ర సమితి' పేరును 'భారత రాష్ట్ర సమితి' గా మార్చినప్పటికీ, ప్రజల్లో ఇప్పటికీ టీఆర్ఎస్ సెంటిమెంట్ బలంగా ఉంది. ఇప్పుడు అదే సంక్షిప్త నామంతో కవిత సరికొత్త పార్టీ పెడితే, భవిష్యత్తులో తమ రాజకీయ మనుగడకు, ఓటు బ్యాంకుకు భారీ గండిపడుతుందనే ఆందోళన భారాస నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఈ పేరును ఎలాగైనా అడ్డుకోవాలని వారు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.మరోవైపు, ఈ అభ్యంతరాలపై కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రతినిధులు దీటుగానే స్పందిస్తున్నారు. ఇప్పటికే ఈసీ లేవనెత్తిన పలు ప్రాథమిక అభ్యంతరాలకు తాము లిఖితపూర్వక వివరణ ఇచ్చామని వారు పేర్కొంటున్నారు. మిగిలిన అభ్యంతరాల వివరాలను కూడా తమకు అధికారికంగా పంపితే, వాటికి కూడా చట్టబద్ధమైన సమాధానాలు ఇస్తామని స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంతో ఈ విషయమై నిరంతరం ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతున్నాయని తెలుస్తోంది. సాంకేతికంగా, చట్టపరంగా తాము సరైన నిబంధనలే పాటించామని కవిత వర్గం చెబుతోంది. త్వరలోనే ఈసీ నుంచి తమకు సానుకూల స్పందన వస్తుందని, 'తెలంగాణ రక్షణ సేన' పేరు అధికారికంగా ఖరారవుతుం దని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.అభ్యంతరాల తీవ్రత, వాటికి పార్టీ ప్రతినిధులు ఇచ్చే వివరణలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కేంద్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది. కవితకు పాత సెంటిమెంట్ కలిసివచ్చి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా.. లేక బీఆర్ఎస్ వేసిన బ్రేకులతో ఈసీ కొత్త లింకులు పెడుతుందా అన్నది తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్గా మారింది.

కంట్రీ క్లబ్ లో ప్రత్యేక ఇండో?టర్కియే కల్చరల్ అండ్ హాస్పిటాలిటీ ఈవెనింగ్

హైదరాబాద్,బేగంపేట కంట్రీ క్లబ్లో ప్రత్యేక ఇండో?టర్కియే కల్చరల్ అండ్ హాస్పిటాలిటీ ఈవెనింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రిపబ్లిక్ ఆఫ్ టర్కియే కాన్సుల్ జనరల్ శ్రీ ఓర్హాన్ యాల్మన్ ఒకాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కంట్రీ క్లబ్ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజీవ్ రెడ్డి కాన్సుల్ జనరల్కు కంట్రీ క్లబ్ ప్రీమియం మెంబర్షిప్ థాయ్లాండ్ మాస్టర్ కార్డ్ ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా టర్కియే సంపన్న సాంస్కృతిక వారసత్వం, నైపుణ్య కళలు, ఆధునిక ఫ్యాషన్ను ప్రతిబింబంగా టర్క్ మోడా పేరుతో ప్రత్యేక టర్కిష్ థీమ్ ఫ్యాషన్ షోను నిర్వహించారు. మూడు సీక్వెన్స్ లో కొనసాగిన ఫ్యాషన్ షో అందరిని మంత్రముగ్దులను చేసింది. భారత్?టర్కియే దేశాల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పరస్పర అవగాహనను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా కొనసాగింది.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కంట్రీ క్లబ్ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ... పర్యాటకం, ఆతిథ్య రంగాల ద్వారా ప్రజలు, సంస్కృతులు, దేశాలను అనుసంధానించడం కంట్రీ క్లబ్ లక్ష్యమని చెప్పారు. సంస్థ అంతర్జాతీయ విస్తరణలో తదుపరి దశలో యూరప్కు వ్యూహాత్మక ప్రవేశ ద్వారంగా టర్కియేను పరిగణిస్తున్నట్లు వెల్లడించారు

ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని : భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూం) సూచించారు. ఎన్టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన బీఎల్వోలు బీఎల్ఏలు కార్పొరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు .ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా అధికారులు, బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి పూర్తి సహకారం తీసుకోవాలని, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఇన్చార్జి కమిషనర్ అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, బీఎల్వోలు, బీఎల్ఏలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ హిందూ అజెండా...టార్గెట్ కమలం...

హైదరాబాద్, జూలై 2, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో శత్రువును దెబ్బతీయాలంటే వారి బలాన్నే బలహీనతగా మార్చాలనే సూత్రాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వక్కాగా వంటబట్టించుకున్నారు. ''ముల్లును ముల్లుతోనే తీయాలి'' అనే సామెతను తూచా తప్పకుండా అమలు చేస్తూ, బీజేపీ మార్కు హిందుత్వ రాజకీయాలకు అదే తరహా ఆధ్యాత్మిక బాణంతో సమాధానం ఇచ్చేందుకు రేవంత్ సిద్ధమయ్యారు. కేవలం రెండు లోక్సభ సీట్ల నుంచి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి ఎదిగిన బీజేపీకి 'హిందుత్వ' నినాదమే కీలక భూమిక పోషించింది. ఉత్తరాదిన మెజారిటీ రాష్ట్రాల్లో ఇదే ఫార్ములాతో అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ, ఇప్పుడు దక్షిణాదిపై.. ముఖ్యంగా తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హిందుత్వ అంశం బీజేపీకి ప్రధాన అజెండాగా మారకుండా ఉండేలా, కాంగ్రెస్ ప్రభుత్వం సనాతన ధర్మాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయడం లేదనే బలమైన సంకేతాలను ప్రజల్లోకి పంపుతూ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఏకంగా రూ. 360 కోట్ల భారీ వ్యయంతో అత్యంత అధునాతన గోశాలల నిర్మాణానికి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. కేవలం గోరక్షణ ప్రకటనలకే పరిమితం కాకుండా యాదాద్రి, వేములవాడ, మొయినాబాద్లలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ గోశాలల ప్రారంభోత్సవానికి ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని భావించడం రేవంత్ రెడ్డి పక్కా రాజకీయ చతురతకు నిదర్శనం. ప్రధాని మోదీ చేతుల మీదుగానే వీటిని ప్రారంభింపజేయడం ద్వారా రాష్ట్రంలో బీజేపీ చేసే రాజకీయ విమర్శల ముఖాన్ని శాశ్వతంగా మూసివేయవచ్చనేది సీఎం రేవంత్ మాస్టర్ ప్లాన్.గోసంరక్షణ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడటం లేదని నిరూపించేందుకు మూడు ప్రధాన కేంద్రాల్లో విస్తృతమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొయినాబాద్లోని యెనికేపల్లిలో 90 ఎకరాల విస్తీర్ణంలో రూ. 160 కోట్ల భారీ వ్యయంతో అధునాతన గోశాల నిర్మాణం కాబోతోంది. ఇది రాబోయే జనవరి నాటికి పూర్తిస్థాయి నిర్వహణలోకి రానుంది. అదేవిధంగా వేములవాడలో 63 ఎకరాలు, యాదాద్రిలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కొక్కటి రూ. 100 కోట్ల చొప్పున వ్యయం చేస్తూ ఆధునికంగా వీటిని నిర్మిస్తున్నారు. ఇవి వచ్చే మే, జూన్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.గోసంరక్షణతో పాటు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమాలకు కూడా రేవంత్ సర్కారు సమాంతరంగా ప్రాధాన్యతనిస్తోంది.ములుగులోని సమ్మక్క-సారలమ్మ గద్దెల పునరుద్ధరణ, బాసర, వేములవాడ సహా దాదాపు 20 ప్రధాన దేవాలయాల అభివృద్ధి పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. యాదాద్రిలో వేద పాఠశాల ఏర్పాటుతో పాటు, రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ చర్యల ద్వారా సనాతన ధర్మ పరిరక్షణలో తాము ఎవరికీ తీసిపోమని కాంగ్రెస్ ఆచరణలో నిరూపిస్తోంది.ఇటీవల బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రంలో ఎక్కడా గోవధ జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం, హైదరాబాద్కు గోవులు తరలకుండా అడ్డుకోగలగడం ఈ వ్యూహంలో భాగమేనని అధికారులు చెప్తున్నారు. దేశవ్యాప్తంగా ముస్లిం వర్గాల నుంచి కూడా గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్న తరుణంలో, రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ఈ నిర్ణయాలు సర్వత్రా సానుకూలతను సంపాదిస్తున్నాయి. మొత్తానికి 'గోమాతాస్త్రం' ద్వారా బీజేపీ హిందుత్వ రాజకీయాలకు రేవంత్ రెడ్డి వేసిన పక్కా వ్యూహాత్మక ఎత్తుగడ తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది.

ద్రామాలు చేసే బదులు కంచన్బాగ్ పీఎస్కు ఆధారాలతో రండి : కాంగ్రెస్ నేతలకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సవాల్



గురుకులాల్లోఅవినీతిపై చర్చకు సిద్ధమని చెప్పిన కాంగ్రెస్ సర్కార్.. మంత్రుల ఆహ్వానం మేరకు గన్పార్క్ బయలు దేరిన హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకుల బృందాన్ని తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారని తెలిసిందే. గంటన్నర పైగా డీసీఎం వ్యాన్లో తిప్పిన పోలీసులు చివరకు మాజీ మంత్రి హరీశ్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నాయకులను కంచన్బాగ్ పోలీసు స్టేషన్కు తరలించి బయట ఎండలో కూర్చోబెట్టారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మమ్మల్ని కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. మేమంతా కంచన్బాగ్ పోలీస్స్టేషన్లో ఉన్నాం. మీరు కూడా మాకు 10 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నారు. మీరు గన్ పార్క్ దగ్గర ఉట్టి చేతులతో కూర్చొని డ్రామాలు చేసే బదులు మీ దగ్గర ఏమైనా ఆధారాలుంటే మేమంతా ఇక్కడే ఉన్నాం.. ఆ ఆధారాలను తీసుకొని కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్కు రండి. మేమెక్కడికి పోం. మీలాగా పిరికిపందలం కాదు.. దొడ్డిదారిన పోయేటోళ్లం కాదు. పోలీసోళ్లను అడ్డం పెట్టి డ్రామాలాడాల్సిన అవసరం లేదన్నారు.మేం పోలీస్ కస్టడీలోనే ఉన్నాం. మీరందరూ కూడా మీ వాహనాల్లో కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ దగ్గర అందరిముందు డిబేట్ చేద్దామన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ . లేదా తెలంగాణను దోచుకోవడంలో బిజీగా ఉంటే దయచేసి పోలీసోళ్లకు చెప్పండి మమ్మల్ని వాహనాల్లో ఇక్కడి నుంచి అక్కడికి తీసుకెళ్లమని చెప్పండి. ఎలాంటి దుర్భాషలు కాని, ఎలాంటి అప్రజాస్వామికమైన భాష కానీ మేం మాట్లాడమన్నారు.

మెదక్ జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు : కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ : జిల్లాలో సంపూర్ణంగా వరి ధాన్యం కొనుగోళ్లు విజయవంతం గా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడించారు. గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు . జిల్లా చరిత్రలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఈ ఏడాది యాసంగిలో రైతులు గతంలో కంటే 1.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించారని వివరించారు.జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు. రైతుల అకౌంట్లలో రూ.1005.66 కోట్లను జమ చేశామన్నారు. 1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేశామని వివరించారు. ఏప్రిల్ 08 న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 27వ తేదీకి పూర్తి చేశామన్నారు. జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, పీఏసీఎస్ -305, ఐకేపీ-185, డీసీఎంఎస్- 43 కేంద్రాల ద్వారా కొనుగోలు జరిపామన్నారు. జిల్లాలో జొన్న రైతులు ఎలాంటి ఆందోళన గురి కావద్దని, జొన్నల కొనుగోళ్ల గురించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు. శుభ్రంగా ఉన్న జొన్నల్ని కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3,609 మంది రైతుల నుంచి 6,347 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానందనీ, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డీపీఆర్వో రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



భాగ్యనగరంలో 20 వేల మంది అక్రమవలసదారులా



హైదరాబాద్, జూలై 2, (న్యూస్ పల్స్)కేంద్ర ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణలో అక్రమ వలసదారులపై నిఘా సంస్థలు జరిపిన విచారణలో విస్తుబోయే నిజాలు వెల్లడయ్యాయి. హైదరాబాద్ నగరంలోనే దాదాపు 21,563 మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు తేలింది. వీరిలో 9,500 మంది రోహింగ్యాలు, 4 వేల మంది బంగ్లాదేశీయులు, 1,400 మంది ఆఫ్రికన్ జాతీయులు ఉన్నారు. తక్కువ జీవన వ్యయం, ఎక్కువ ఉపాధి అవకాశాల వల్ల వీరంతా హైదరాబాద్ బాట పట్టారు. ఈ నేపథ్యంలో రోహింగ్యాల నివాసం జాతీయ భద్రతకు తీవ్ర ఆందోళనకరమని నకిలీ గుర్తింపు పత్రాలు రద్దు చేయాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలోకి చొరబడుతున్న అక్రమ వలసదారుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో.. తెలంగాణ నిఘా వర్గాలు క్షేత్రస్థాయిలో జరిపిన దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. పొరుగు దేశాల నుంచి అక్రమ మార్గాల్లో సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి ప్రవేశించిన విదేశీయుల సంఖ్య వేలల్లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిఘా సంస్థలు, ఇమిగ్రేషన్ బ్యూరో, రాష్ట్ర పోలీస్ విభాగాలు సంయుక్తంగా సేకరించిన ప్రాథమిక లెక్కల ప్రకారం.. ఒక్క హైదరాబాద్ మహానగర పరిధిలోనే దాదాపు 20 వేల మందికి పైగా అక్రమ వలసదారులు నివసిస్తున్నట్లు తేలింది. వాస్తవంలో ఈ సంఖ్య రికార్డుల కంటే చాలా ఎక్కువగా ఉండవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.అధికారుల సేకరించిన నివేదికల ప్రకారం.. నగరంలో నివసిస్తున్న మయన్మార్ దేశానికి చెందిన రోహింగ్యాల సంఖ్య సుమారు 9,500 వరకు ఉంది. ఇక బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారు అధికారికంగా కేవలం 40 మంది మాత్రమే రికార్డుల్లో ఉండగా.. అనధికారికంగా చొరబడిన వారి సంఖ్య 4 వేలకు పైనే ఉందని తెలుస్తోంది. వీరితో పాటు వివిధ ఆఫ్రికా దేశాలకు చెందిన వలసదారులు 1400 మందికి పైగా ఉన్నారు. బతుకుదెరువు కోసం వచ్చిన వారిపై మానవతా దృక్పథం చూపినప్పటికీ, అక్రమ చొరబాట్లు చట్టరీత్యా నేరం కాబట్టి వీరిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల వలసదారులలో కొందరు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యాపారంలో మునిగితేలుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈగల్ అధికారులు జరిపిన నిఘా ఆపరేషన్లలో 2025లో 24 మంది ఆఫ్రికన్లను డ్రగ్స్ కేసులలో అరెస్టు చేశారు. పాత వారితో కలుపుకుని మొత్తం 42 మందిని ఇప్పటికే డిపోర్టేషన్ ద్వారా వారి దేశాలకు పంపించివేశారు.బంగ్లాదేశ్, మయన్మార్ వంటి సరిహద్దు దేశాల నుంచి వచ్చే చొరబాటుదారులు సాధారణంగా సరిహద్దు రాష్ట్రాల్లోనే ఆవాసం పొందుతారు. కానీ, దేశంలోని ఇతర మెట్రో నగరాలైన ఢిల్లీ, ముంబైలతో పోలిస్తే హైదరాబాద్లో జీవన వ్యయం చాలా తక్కువగా ఉండటం, పైగా ఇక్కడ ఉపాధి అవకాశాలు పుష్కలంగా దొరుకుతుండటంతో వారంతా భాగ్యనగరం బాట పడుతున్నారు. మరికొందరు విద్య, వైద్యం, వ్యాపార వీసాలపై అధికారికంగానే ఇక్కడికి వచ్చి వీసా గడువు ముగిసిన తర్వాత అజ్ఞాతంలోకి వెళుతున్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో వీరి ఆచూకీ కనిపెట్టడం ఇమిగ్రేషన్ బ్యూరోకు కష్టంగా మారింది.హైదరాబాద్లో రోహింగ్యాలు, ఇతర దేశాల అక్రమ వలసలపై తెలంగాణ జనసేన పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో వేలాదిగా రోహింగ్యాలు నివసించడం జాతీయ భద్రతకు తీవ్ర ముప్పు. అక్రమ వలసలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, నకిలీ గుర్తింపు పత్రాల తయారీ వల్ల మన ప్రభుత్వ వ్యవస్థలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. మోసపూరితంగా పొందిన ఆధార్ కార్డులు, ఓటర్ ఐడీలను తక్షణమే స్క్రీనింగ్ చేసి రద్దు చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూడకుండా.. దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన విషయంగా పరిగణించి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు.

పఠాన్ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ సేవలు ఎనలేనివి..

నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం.

చిలకలూరిపేట ,నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో పఠాన్ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ ద్వారా బంగారు వ్యాపారి పఠాన్ యూసుఫ్ చేస్తున్న సేవలు అమూల్యం అని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. 02-07-2026 గురువారం ఉదయం తొమ్మిది గంటలకు దాసరి సురేష్ అనే వికలాంగునికి మూడు చక్రాల సైకిల్ యూసుఫ్ ఆర్థిక సహాయంతో రావు సుబ్రహ్మణ్యం చేతులమీదగా అందించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరికూటి నాగేశ్వరావు, పులుగుజ్జు మహేష్,జనసేన పార్టీ నాయకులు ముత్యాల బాబు ప్రముఖ న్యాయవాది సాపా ఆదినారాయణ,కాపుసంఘం నాయకులు అంకిరెడ్డి రమేష్, గట్టా మెడికల్స్ అధిపతి గట్టా రమేష్,తన్నీరు సురేష్, గంటా పాపారావు,రావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు.

ప్రయోగానికి విక్రమ్-1 రాకెట్ సిద్ధం.. చరిత్ర సృష్టించనున్న హైదరాబాదీ స్టార్టప్



హైదరాబాద్: భారతీ అంతరిక్ష రంగంలో.. హైదరాబాద్ కంపెనీ కొత్త పుంతలు తొక్కనున్నది. నగరానికి చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రూపొందించిన విక్రమ్-1రాకెట్ త్వరలో నింగికి ఎగరనున్నది. తొలిసారి దేశంలో ఓ ప్రైవేటు కంపెనీ.. ఆర్బిటాల్ క్లాస్ రాకెట్‌ను డెవలప్ చేసింది. విక్రమ్-1 రాకెట్ టెస్ట్ ఫ్లయిట్‌కు మిషన్ ఆగమన్ అని పేరు పెట్టారు. ప్రస్తుతం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ సెంటర్‌లో ఉన్న ఫస్ట్ లాంచ్ ప్యాడ్‌లో ఆ రాకెట్ సిద్ధంగా ఉన్నది.జూలై 12 నుంచి ఆగస్టు 4వ తేదీ మధ్య ఈ రాకెట్‌ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి. గతంలో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థలో పనిచేసిన ఇంజినీర్లు ఈ స్కైరూట్ కంపెనీని స్థాపించారు. రాకెట్ ల్యాబ్ కంపెనీ తరహాలో స్కైరూట్ చిన్న తరహా రాకెట్లను నిర్మిస్తున్నది.ఏడంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను మల్టీస్టేజ్ లాంచ్ వెహికిల్‌గా రూపొందించారు. దిగువ భూ-కక్ష్యలోకి సుమారు 350 కిలోగ్రాముల పేలోడ్‌ను ఈ రాకెట్ మోసుకెళ్తుంది. భారత్‌కు చెందిన బిలియన్ డాలర్ల స్పేస్ స్టార్టప్‌గా స్కైరూట్ నమోదు అయ్యింది.

ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ గుంతలు.. రహదారి నాణ్యత, అవినీతిపై ఆరోపణలు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ నుంచి డ్రెహ్రాడూన్ మధ్య నిర్మించిన ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో కొందరు వాహనదారులు ఈ భారీ గుంతల గురించి మిగతా వాహనదారులను అప్రమత్తం చేశారు. సుమారు రూ. 12,000 కోట్ల వ్యయంతో 212 కిలోమీటర్ల పొడవున్న నిర్మించిన ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేను ఏప్రిల్ 14న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ నగరాల మధ్య కేవలం రెండు గంటల్లోనే సాఫీగా ప్రయాణించేలా ఈ రహదారిని ఏర్పాటు చేశారు.కాగా, ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభమై మూడు నెలలు కూడా కాకముందే రహదారి నాణ్యతలో డొల్లతనం బయటపడింది. ఉత్తరప్రదేశ్ షమ్లిలోని హాథీ కరోడా గ్రామం సమీపంలో ఎక్స్‌ప్రెస్‌వేపై రెండు భారీ గుంతలు ఏర్పాడ్డాయి. ఆ గుంతల్లో వేగంగా వెళ్లిన పలు వాహనాలు అదుపుతప్పడంతో పాటు వీల్స్ దెబ్బతిన్నాయి. ప్రమాదాన్ని పసిగట్టిన కొందరు వాహనదారులు మిగతా వాహనదారులను అప్రమత్తం చేశారు.మరోవైపు ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేలో ఏర్పడిన భారీ గుంతలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. 'అవినీతికి ఇంతకంటే ఎక్కువ రుజువు ఇంకేం కావాలి? ప్రతి శాఖలోనూ బహిరంగ దోపిడీ జరుగుతోంది' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ షామా మహమ్మద్ ట్వీట్ చేశారు.అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కూడా ఈ గుంతల వీడియోను పోస్ట్ చేసింది. 'ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి రూ.12,000 కోట్లు ఖర్చు చేశారు. కానీ కొద్ది కాలంలోనే మోదీ ప్రభుత్వ అభివృద్ధి లోపాలు బయటపడ్డాయి' అని విమర్శించింది. 'రూ.110కే 20 శాతం ఇథనాల్ పెట్రోల్ కొంటూ, రూ.650 టోల్ టాక్స్ చెల్లించడాన్ని ఊహించుకోండి, అయినా ప్రాణానికి గ్యారెంటీ లేదు' అని ఒకరు ఆరోపించారు.కాగా, ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే ఏర్పడిన భారీ గుంతలపై విమర్శలు, అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో అధికారులు స్పందించారు. భారీ గుంతలు ఏర్పడిన ప్రదేశంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిరంతర కృషి

తొగుట: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి (నిరంతరం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తొగుట మండలానికి 54 ఇందిరమ్మ ఇళ్లుమంజూరు కాగా, వెంకట్రావుపేట గ్రామంలో సర్పంచ్ బండారి కవిత స్వామిగౌడ్‌తో కలిసి 11మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండలంలోని 54మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. రెండవ విడతలో కూడా ఇళ్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించామని వివరించారు. ప్రజాప్రతినిధిగా ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని కొనియాడారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి , సాగునీటి సమస్యల పరిష్కారం, రైతుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఎమ్మెల్యేకృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, పార్టీ గ్రామ అధ్యక్షుడు పులిగారి శివయ్య, వార్డు సభ్యులు వడ్డె లలిత, జహంగీర్, మిద్దె శ్రీనివాస్, నాయకులు పులిగారి లక్ష్మణ్, పాత్కుల స్వామి, మల్లేశం, సురేష్, కనకరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



వరద కాల్వ ద్వారా ఆయకట్టు గ్రామాల చెరువులు నింపాలి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

వేల్పూర్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని వరద కాల్వ మరమ్మతు పనులు పూర్తి అయినందున వరద కాలువను రివర్స్ పంపింగ్ ద్వారా నింపి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఈఈ లాల్ సింగ్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు.ఇటీవల దెబ్బతిన్న వరద కాల్వ మరమ్మతు పనులు పూర్తి అయినందున సబ్ కాంట్రాక్టర్ల మధ్య నెలకొన్న చిన్నపాటి వివాదం వల్ల పనులు నెమ్మదించినట్లు ఇరిగేషన్ ఈఈ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మాజీ మంత్రి తక్షణమే ఇరు వర్గాల కాంట్రా క్టర్లతో మాట్లాడి, ఒకట్రెండు రోజుల్లో వివాదాన్ని పూర్తిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పనులకు ఎలాంటి ఆటంకం కలగకూడదని, అవసరమైతే తాను కూడా స్వయంగా ప్రధాన కాంట్రాక్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.వరద కాల్వపై ఏర్పాటు చేసిన తూముల ద్వారా నియోజకవర్గంలోని కాలువ పరిధి గ్రామాల చెరువులు నింపడానికి, ఆయా గ్రామాల రైతాంగానికి సాగునీరు అందించడానికి ఈ వరద కాల్వే ఏకైక ఆధారమని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలో 15.2 టీఎంసీల నీటి నిల్వ ఉందని, ఎగువన ఉన్న బాబ్లీ ప్రాజెక్ట్ నుంచి 14 గేట్లు ఎత్తి 5.2 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఈఈ లాల్ సింగ్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి వివరించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎస్సారెస్పీ నుంచి గానీ లేదా కింది నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా గానీ వరద కాల్వను పూర్తిగా నింపి, ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి సాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



సీనియర్ నేత మనీశ్ తివారీని పక్కన పెట్టిన కాంగ్రెస్!

వచ్చే ఏడాది ఎన్నికలకు సిద్ధం అవుతున్న పంజాబ్ కాంగ్రెస్ ఈ దిశగా కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల కమిటీల బాధ్యతలను పలువురు నేతలకు అప్పగించింది. అయితే, సీనియర్ నేత, ఎంపీ మనీశ్ తివారీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వకపోవడం రాష్ట్రంలో చర్చకు దారి తీసింది. ఈ విషయంపై మనీశ్ తివారీ ఎక్స్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.'అసలు నైపుణ్యాలు ఉండటమే ఒక పెద్ద తప్పు లాగా ఉంది. జనాల అభద్రతా భావాలను తొలగించే మార్గం నాకు తెలిసుంటే బాగుండేది. కాంగ్రెస్ నాకు గత 45 ఏళ్లల్లో ఎన్నో అవకాశాలు ఇచ్చింది. నేనూ నా జీవితాన్ని పార్టీకి అంకితం చేశాను. కానీ జీవితంలో ఏది రాసిపెట్టి ఉందో అదే జరుగుతుంది' అని ఆయన ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. అయితే, మనీశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న చండీగఢ్ రాష్ట్రం పరిధిలోకి రాకపోవడంతో ఆయనకు ఎన్నికల బృందంలో చోటు దక్కలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తివారీ గతంలో లూథియానా, ఆనంద్‌పూర్ లోక్‌సభ స్థానాలకు ప్రాతినిధ్యం వహించారు.ఇక గురువారం కాంగ్రెస్ పలు ఎన్నికల కమిటీలకు చైర్‌పర్సన్‌లను ప్రకటించింది. ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్స్‌ను కూడా నియమించింది. తివారీకి మాత్రం ఎలాంటి ఎన్నికల బాధ్యతలు దక్కలేదు. ఇక, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా అమరీందర్ సింగ్‌ను కొనసాగించడంపై చరణజీత్ సింగ్ ఛన్నీ వంటి సీనియర్ నేతలు పలువురు అసంతృప్తితో ఉన్నట్టు కూడా తెలుస్తోంది. ఈసారి ఎన్నికల ప్రచార కమిటీకి చరణ్‌జీత్ సింగ్ ఛన్నీ నేతృత్వం వహిస్తున్నారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ కోఆర్డినేషన్ కమిటీకి విజయ్ ఇందర్ సింఘ్లా నాయకత్వం వహిస్తున్నారు.



విరాళాల వివాదంలో కీలక పరిణామం.. చంపత్ రాయ్‌పై పోలీసులకు ఫిర్యాదు..

అయోధ్య నిధుల దుర్వినియోగం వ్యవహారంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్? జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్? రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జూన్ 27వ తేదీన ఆయన తన రాజీనామాను సమర్పించారు. చంపత్ రాయ్‌తో పాటు ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా కూడా రాజీనామా సమర్పించారు. విరాళాల దుర్వినియోగం వివాదంలో నైతిక బాధ్యత వహిస్తూ ఈ ఇద్దరు నేతలు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. చంపత్ రాయ్?పై 'ది బార్ అసోసియేషన్ ఆఫ్ ఫైజాబాద్' లాయర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయోధ్య జిల్లాలోని రామజన్మ భూమి పోలీస్ స్టేషన్‌లో చంపత్ రాయ్‌తో పాటు అనిల్ మిశ్రా, కృష్ణ దేవ్, గోపాల్ రావ్‌లపై కూడా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫైజాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాళికా శరణ్ మిశ్రా మీడియాతో మాట్లాడారు. ' పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాము. ఐదుగురు వ్యక్తులు ఫిర్యాదు హార్డ్ కాపీ తీసుకోవడానికి స్టేషన్‌లోకి వెళ్లారు. పోలీసులు ఫిర్యాదు కాపీ ఇవ్వకపోతే ఆందోళన కొనసాగిస్తాము. రామ్ మందిర్ విషయంలో నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు భరోసా ఇచ్చారు' అని తెలిపారు.కాగా, విరాళాల లెక్కింపులో అవినీతి జరిగిందంటూ సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ జూన్ 7వ తేదీన సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే యూపీ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. జూన్ 25వ తేదీన పలువురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. విరాళాల లెక్కింపు ప్రక్రియతో సంబంధం ఉన్న 8 మంది ఉద్యోగులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా చంపత్ రాయ్ స్టేట్‌మెంట్‌ను దర్యాప్తు అధికారులు రికార్డ్ చేశారు. ఇక, జులై 6వ తేదీన అయోధ్యలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అత్యవసర సమావేశం నిర్వహించనుంది. 2/3 వంతు మెజారిటీతో చంపత్ రాయ్, అనిల్ మిశ్రాల భవితవ్యంపై ట్రస్ట్ నిర్ణయం తీసుకోనుంది. సిట్ సిఫార్సుల మేరకు ట్రస్ట్ మేనేజ్‌మెంట్‌లో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి.



ప్రభుత్వం కూలుతుందన్న డీఎంకే ప్రచారాన్ని కొట్టిపారేసిన తమిళనాడు సీఎం విజయ్

చెన్నై, జూలై 2: తమిళనాడులో రాజకీయ సమీకరణాలు, ప్రభుత్వంపై వస్తున్న ఊహాగానాలకు తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ గట్టి సమాధానమిచ్చారు. చెన్నైలో నిర్వహించిన మిత్రపక్షాల ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని, కూటమి నేతలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూలిపోతుందంటూ ప్రతిపక్షాలు, కొన్ని వర్గాలు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తమ ప్రభుత్వానికి ఎలాంటి ముప్పు లేదని, ప్రజా తీర్పును గౌరవిస్తూ ప్రభుత్వం పూర్తి కాలం విజయవంతంగా కొనసాగుతుందని సీఎం విజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా తమను దెబ్బతీయాలని చూసే వారి వ్యూహాలు ఫలించవని స్పష్టం చేశారు.ప్రభుత్వ పనితీరు, కూటమి గమనంపై మాట్లాడిన ముఖ్యమంత్రి, తమ ప్రయాణంలో రెండు ప్రధాన సూత్రాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయకుండా, పారదర్శకమైన పాలన అందించడమే తమ లక్ష్యమన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తూ, లౌకికవాద విలువలను కాపాడతామని చెప్పారు. 'అవినీతిరహిత పాలన, లౌకికవాదం అనేవి మా ప్రభుత్వానికి రెండు కళ్లు. ఈ రెండు కీలక అంశాల్లో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదు' అని విజయ్ స్పష్టం చేశారు.కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నీ మరింత సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం పిలుపునిచ్చారు. మిత్రపక్షాలన్నీ ఐక్యంగా ఉంటూ, కేవలం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. రాజకీయ విమర్శలను పక్కనబెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే అందరి ముందున్న ఏకైక లక్ష్యం కావాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

కేతన్‌ను లోయలోకి ఎవరు తోశారో ఆధారాల్లేవు.. లైడిటెక్టర్ పరీక్షకు కోర్టు అనుమతి కోరిన పోలీసులు



పుణే రియల్టర్ కేతన్ అగర్వాల్ హత్య కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితురాలు సియా గోయల్ (కు లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరారు. కేతన్‌ను లోయలోకి తోసింది ఎవరో నిర్ధారించే ప్రత్యక్ష సాక్ష్యాలు తమ దగ్గర లేవని కోర్టుకు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా దర్యాప్తునకు ఉపయోగపడే కొత్త సమాచారం లభించే అవకాశం ఉందని చెప్పారు.సియా గోయల్, చేతన్ చౌదరి వాంగ్మూలాలు ఇప్పటికే నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. అయితే వాటితోనే కేసును నిర్ధారించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. అందుకే పాలిగ్రాఫ్ పరీక్ష అవసరమని కోర్టుకు విన్నవించారు. ఈ పరీక్ష ఫలితాలు కోర్టులో ప్రత్యక్ష సాక్ష్యాలుగా పరిగణించకపోయినా దర్యాప్తునకు కొత్త ఆధారాలు సేకరించేందుకు ఉపయోగపడతాయని పోలీసులు వెల్లడించారు. కాగా జూన్ 18న లోహగడ్ కోట వద్ద కేతన్ హత్య జరిగింది.ఈ హత్య తర్వాత కొంతసేపు కేతన్ మొబైల్ సియా వద్దే ఉందని గుర్తించారు. ఆ సమయంలో అందులోని కీలక సమాచారం తొలగించారా అనే కోణంలో ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఘటనను పోలీసులు రీక్రియేట్ చేశారు. సియా, చేతన్ ఇద్దరూ జులై 3 వరకు పోలీసుల కస్టడీలో ఉండనున్నారు.

సిక్కు మైనార్టీలను పాక్ రక్షించడం లేదు: బీజేపీ మాల్వీయా



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌లోని ఫరూకాబాద్‌లో ఉన్న 125 ఏళ్ల క్రితం నాటి చరిత్రాత్మక శ్రీ గురు సింగ్ సాహెబ్ సాహిబ్ గురుద్వారాను కూల్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన పట్ల బీజేపీ స్పందించింది. సిక్కు మైనార్టీలకు పాకిస్థాన్ రక్షణ కల్పించడంలో విఫలమైనట్లు పేర్కొన్నది. బీజేపీ నేత అమిత్ మాల్వీయా తన ఎక్స్ అకౌంట్‌లో రియాక్ట్ అయ్యారు. ఇది కేవలం విధ్వంసం మాత్రమే కాదు అని, వ్యవస్థీకృత నిర్లక్ష్యమని.. పాకిస్థాన్‌లో ఉన్న సిక్కు వారసత్వ గుర్తులను కావాలనే ధ్వంసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పాకిస్థాన్ కపట వైఖరిని విస్మరించలేమన్నారు.పాకిస్థానీ ఏజెన్సీలు స్థానిక స్కికులను భారత్‌పైకి రెచ్చగొడుతున్నాయని, మరో వైపు సిక్కు చరిత్ర, విశ్వాసం, గుర్తింపు ఆనవాళ్లను తుడిచి వేసే ప్రక్రియలో పాకిస్థాన్ ఉన్నట్లు ఆరోపించారు. పాకిస్థాన్ అనుసరిస్తున్న కుటిల్ ఎజెండా అందరికీ తెలుసు అని, సిక్కు మతస్తుల విశ్వాసాలు, వారసత్వాన్ని, హక్కులను కాపాడేది ఎవరో వారికి తెలుసు అన్నారు. పాకిస్థాన్‌తో పాటు ఆ ఆదేశానికి మద్దతు ఇస్తున్న భారత వ్యవస్థలు రాజకీయం నిర్వీర్యం అవుతాయని, పాక్ చేపట్టిన చర్య ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీ సందేశం వెళ్తుందని భావిస్తున్నట్లు మాల్వీయా వెల్లడించారు
పంజాబ్ ప్రావిన్సులోని ఫరూకాబాద్‌లో ఉన్న చరిత్రాత్మక గురుద్వారాను స్థానిక వ్యాపారి కూల్చివేశాడు. దీంతో సిక్కు వర్గ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ నుంచి ఎన్వోసీ లేకుండానే ఆ వ్యాపారి గురుద్వారాను కూల్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. పంజాబ్ సీఎం మరియం నవాజ్ దీనిపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. సింగ్ సాహెబ్ గురుద్వారాను తక్షణమే మరమ్మత్తు చేయాలని పంజాబ్ మైనార్టీల శాఖ మంత్రి రమేశ్ సింగ్ అరోరా తెలిపారు.

'ప్రతి ఎకరాకు జియో ట్యాగింగ్' చండూరు ఏఓ మల్లేష్

చండూరు, జులై 02 : ప్రతి ఎకరాకు జియో టాగినీగ్ చేయనున్నట్లు చండూరు మండల వ్యవసాయ అధికారి మల్లేష్ తెలిపారు. చండూరు మండలంలోని బంగారిగడ్డ రైతు వేదిక నందు గురువారం గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీత అధ్యక్షతన నిర్వహించిన కాటన్ కపాస్ కాంతి పథకం కింద వచ్చిన పత్తి విత్తనాలను (అధిక సాంద్రత పత్తి) రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. ఈ పథకం కింద వచ్చిన విత్తనాలను రైతులు కచ్చితంగా విత్తుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే విత్తనాలు నాటిన రైతులు తీసుకోవడానికి అవకాశం లేదని, అధిక సాంద్రత పత్తి ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత ఏఈఓలను సంప్రదించి తమ ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం, రైతు వాంగ్మూలం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.ఒక్క రైతుకి/ కుటుంబానికి ఒక ఎకరానికి మాత్రమే విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని తర్వాత విత్తనాలు తీసుకున్న రైతుల పంట క్షేత్రాలలో అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. దీనికి జియో టాగింగ్ చేయడం జరుగుతుంది కావున రైతులు ఇది గమనించి కచ్చితంగా విత్తనాలు నాటుకునే రైతులు మాత్రమే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు, తలారి నరసింహ, ధోనిపాముల, బోడంగిపర్తి సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



జడ శ్రావణ్ తో జాగ్రత్త పడుతున్న జగన్!



విజయవాడ, జూలై 2 ఏపీ రాజకీయాల్లో కుల ప్రభావం అధికంగా ఉంటుంది. కులాల వారీగా ఓట్లు చీలిపోతాయి కూడా. అలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రెడ్డి సామాజిక వర్గం అండ ఉంటుంది. మరోవైపు దళిత క్రైస్తవ ఓటర్లు కూడా అటువైపే మొగ్గు చూపుతారు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. కానీ దళిత క్రైస్తవులు మాత్రం ఆ పార్టీని ఆదరించారు. అయితే ఆ ఓటు బ్యాంకు పై తాజాగా గురి పెట్టారు జడ శ్రవణ్ కుమార్. గోదావరి జిల్లాలో దళిత క్రైస్తవ సభ పెట్టి.. మీరంతా జడ శ్రావణ్ తాలూకా అని చెప్పే రోజు వస్తుందని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ మాదిరిగా ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అవుతానని కూడా తేల్చి చెప్పారు. పనిలో పనిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై కూడా సున్నిత విమర్శలు చేశారు. దీంతో ఆ పార్టీలో అంతర్మథనం ప్రారంభం అయ్యింది.కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకు జడ శ్రావణ్ కుమార్ సేవలను వాడుకోవాలని చూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. సాక్షి మీడియాలో ఆయన ప్రెస్మీట్లకు ఎనలేని ప్రాధాన్యం దక్కుతూ వస్తోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తో పాటు ప్రభుత్వాన్ని ఇరుక్కున పెట్టేలా జడ శ్రావణ్ కుమార్ వ్యాఖ్యలు నడిచేవి. ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ శ్రావణ్ కుమార్ ను ఒక అస్త్రంగా మార్చుకోవాలని చూసింది. కానీ ఇప్పుడు అదే జడ శ్రవణ్ నేరుగా జగన్మోహన్ రెడ్డికి అత్యంత కీలకమైన దళిత క్రైస్తవ ఓటు బ్యాంకుకే ఎసరు పెట్టేలా ఉన్నారు. ఏలూరులో దళిత క్రైస్తవ సమర శంఖారావం బహిరంగ సభ నిర్వహించారు. అయితే ఇది కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సభ. కానీ వైసీపీని ఉలిక్కిపడేలా చేసేసారు శ్రావణ్ కుమార్.ఆకివీడు ఘటన నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు క్రైస్తవ మతాన్ని కించపరిచారని ప్రధాన అజెండాతో ఈ సభ నడిచింది. రఘురామకృష్ణం రాజును తీవ్రస్థాయిలో టార్గెట్ చేసిన జడ శ్రావణ్ కుమార్ ఈ సభ ద్వారా దళిత క్రైస్తవులను ఒక తాటిపైకి తెచ్చే ప్రయత్నం చేశారు. తనను తాను అభినవ అంబేద్కర్ గా చూపించే ప్రయత్నం చేశారు. కేవలం వేదికలపై ఉపన్యాసాలకే పరిమితం కాకుండా.. ఇకపై రాష్ట్రంలోని దళిత క్రైస్తవులంతా పాము జడ శ్రావణ్ తాలూకా అని గర్వంగా చెప్పుకోవాలి అంటూ ఇచ్చిన పిలుపు వైసిపిలో సంచలనంగా మారుతుంది. ఆ పార్టీ నేతలు ఇప్పుడు శ్రావణ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ ఓటు బ్యాంకు పైనే గురి పెడతారా అని ప్రశ్నిస్తున్నారు. తాము మీడియా మైలేజ్ ఇస్తూ.. పరోక్షంగా పాలు పోసి పెంచిన జడ శ్రావణ్.. ఇప్పుడు సొంత సామాజిక వర్గాలను చీల్చే ప్రయత్నం చేస్తుండడం పై వైసీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.జడ శ్రావణ్ కుమార్ నేరుగా ఈసారి తాను ఉప ముఖ్యమంత్రిని అవుతానని చెబుతున్నారు. అయితే అది ఎలా సాధ్యమో తెలియడం లేదు. కానీ అనవసరంగా జడ శ్రవణ్ కుమార్ ను హైలెట్ చేశామని వైసిపి నేతలు బాధపడుతున్నారు. ఇప్పుడు ఈ అంశంతో కూటమికి ప్రయోజనం చేకూర్చేలా ఉంది పరిస్థితి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకులో చీలిక వస్తే ఆ పార్టీకి దారుణ పరాజయం తప్పదు.. జడ శ్రావణ్ నిజంగా దళిత క్రైస్తవ ఓట్లను టార్గెట్ చేసుకుంటే ప్రతి నియోజకవర్గంలో వేలాది ఓట్లకు గండి పడవచ్చు వైసీపీకి. కూటమిని దెబ్బతీయడానికి వాడిన అస్త్రం ఇప్పుడు రివర్స్ తిరిగి జగన్ సొంత సామ్రాజ్యాన్ని దెబ్బతీసేలా ఉంది.


ఆ 10 మంది ఎమ్మెల్యేలపై టీడీపీ సైలెంట్ యాక్షన్



విజయవాడ, జూలై 2 ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది. అధికార తెలుగుదేశం పార్టీ లో అంతర్గత క్రమశిక్షణపై ఆ పార్టీ హైకమాండ్ అత్యంత కఠినమైన వైఖరిని అవలంబిస్తోంది. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఉత్సాహంలో కొందరు ఎమ్మెల్యేలు రూట్ మారుస్తూ, పార్టీ గీసిన లక్ష్మణ రేఖను దాటుతుండటంపై అధినేత నారా చంద్రబాబు నాయుడు సీరియస్ యాక్షన్‌కు దిగినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా వివాదాస్పద వ్యాఖ్యలు, సొంత క్యాడర్‌తో విభేదాలు, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్న కొందరు శాసనసభ్యులను హెచ్చరించడం మానేసి.. నేరుగా దూరం పెట్టే వ్యూహాన్ని టీడీపీ అమలు చేస్తోంది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మొదటి నుండి తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తూ వచ్చారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పార్టీ హైకమాండ్ నిర్ణయాలను బహిరంగంగానే ధిక్కరిస్తూ, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా అనంతృప్తి వెళ్లగక్కుతున్నారు. పార్టీ అధిష్ఠానం పలుమార్లు అంతర్గతంగా హెచ్చరించినప్పటికీ ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. దీంతో టీడీపీ అగ్రనాయకత్వం ఆయనను పూర్తిగా పక్కనబెట్టేసింది. ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణను ఇప్పటికే ఇతర నేతలు చూస్తున్నారు. ఆయనను కేవలం పేరుకే ఎమ్మెల్యే అన్నట్లుగా మార్చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా ఇదే గతి పడుతుందనేందుకు కొలికపూడి ఎపిసోడ్ ఒక ఉదాహరణగా నిలిచింది.మరోవైపు సత్యవేడు ఎమ్మెల్యే కోనేరు ఆదిమూలం ప్రవర్తన కూడా పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. మహిళతో వివాదాస్పదంగా ప్రవర్తించి వార్తల్లోకి ఎక్కిన ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఆ వివాదం సెటిల్ చేసుకున్నా ఆయనను పార్టీలో కలుపుకోలేదు. అందుకే ఆయన కుమారుడు ఇటీవల ప్రెస్మీట్ పెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.అయినా టీడీపీ హైకమాండ్ పట్టించుకోవడం లేదు. సత్యవేడులో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న పాత కార్యకర్తలు సైతం ఆయనను ఓన్ చేసుకోవడం లేదు. ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ నివేదికల ద్వారా, సోషల్ మీడియా ఫీడ్‌బ్యాక్ ద్వారా గ్రహించిన చంద్రబాబు.. సత్యవేడులో ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే పనులు జరిగేలా ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని రంగంలోకి దించారు. తద్వారా క్యాడర్‌ను కాపాడుకుంటూనే, ఎమ్మెల్యేకు గట్టి షాక్ ఇచ్చారు. వలం ఈ ఇద్దరే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది మందికి పైగా ఎమ్మెల్యేల జాబితాను పార్టీ ఇంటెలిజెన్స్ వింగ్ సిద్ధం చేసింది. అధికారం అండతో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం, ఇసుక, భూ దందాల్లో తలదూర్చడం, కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీ నేతలతో సత్సంబంధాలు కొనసాగించకుండా వివాదాలు కొనితెచ్చుకోవడం వంటి నెగెటివ్ రిపోర్ట్ ఉన్న నేతలందరినీ ఈ లిస్టులో చేర్చారు. వీరిలో కొందరు ఉత్తరాంధ్ర, మరికొందరు రాయలసీమ ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నట్లుగా చెబుతున్నారు. గతంలో 2014-19 మధ్య కాలంలో కొందరు ఎమ్మెల్యేల మితిమీరిన ప్రవర్తన వల్లే పార్టీ 23 సీట్లకు పడిపోయిందనే చేదు నిజాన్ని చంద్రబాబు నాయుడు ఎప్పటికీ మర్చిపోలేదు. అందుకే, ఈసారి 135 కి పైగా సీట్ల భారీ మెజారిటీ ఉండటంతో.. ఒకరిద్దరు లేదా పది మంది ఎమ్మెల్యేలు దూరమైనా ప్రభుత్వానికి వచ్చే ముప్పేమీ లేదనే ధీమాతో హైకమాండ్ ఉంది. వ్యవస్థ ముఖ్యం, ప్రజల్లో పార్టీ ఇమేజ్ ముఖ్యం.. అంతేకానీ దారి తప్పిన ఎమ్మెల్యేల కోసం పార్టీ ప్రతిష్టను పణంగా పెట్టలేం అని లోకేష్, చంద్రబాబు ఇద్దరూ అంతర్గత సమావేశాల్లో తెగేసి చెప్పారు. మారమని హెచ్చరించడం కంటే, వారిని పక్కనబెట్టి ప్రత్యామ్నాయ నేతలను తయారు చేయడం ద్వారా సదరు ఎమ్మెల్యేల పొగరు దించే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.టీడీపీ హైకమాండ్ తీసుకుంటున్న ఈ నిశ్శబ్ద అడుగులు.. సదరు వివాదాస్పద ఎమ్మెల్యేలకు భవిష్యత్తుపై పెద్ద హెచ్చరికగా మారాయి. ప్రస్తుతం వీరిని దూరం పెట్టడం అంటే.. వచ్చే ఎన్నికల్లో వీరికి టికెట్లు దక్కే ప్రసక్తే లేదనే సంకేతాన్ని క్యాడర్‌కు బలంగా పంపడమే. సోషల్ మీడియాలో కూడా ఈ ఐసోలేషన్ స్ట్రాటజీపై సామాన్య కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు తప్పు చేస్తే వెనకేసుకొచ్చే పాత రోజులు పోయాయని, పద్ధతి మార్చుకోకపోతే ఎంతటి సీనియర్ అయినా మాజీ అవ్వక తప్పదని టీడీపీ పంపుతున్న ఈ స్ట్రాంగ్ మెసేజ్.. మిగిలిన ఎమ్మెల్యేలను కూడా దారిలోకి తెస్తుందని భావిస్తున్నారు.

వైసీపీ బలమైన స్థానాలే టార్గెట్...

విశాఖపట్టణం, జూలై 2అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ పోటీ రోజురోజుకు మరింత ఆసక్తికరంగా మారుతోంది. ముఖ్యంగా వచ్చే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి పార్టీ తమ బలహీన, బలమైన ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది. ఈ క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన నియోజకవర్గంగా భావించే అరకు ఇప్పుడు జనసేన పార్టీ వ్యూహాల్లో కీలక స్థానం సంపాదించిందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.అరకు ప్రాంతంలో గత కొన్నేళ్లుగా వైసీపీకి బలమైన మద్దతు ఉంది. గిరిజన ఓటర్లలో ఆ పార్టీకి మంచి పట్టుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు అదే ప్రాంతంలో తన బలాన్ని పెంచుకోవాలని జనసేన భావిస్తున్నట్లు సమాచారం. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ఆ పార్టీ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అరకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం పొందుతోంది. కూటమి రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి నియోజకవర్గంలో బలమైన నిర్మాణం అవసరమని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అందుకే స్థానిక కార్యకర్తలను మరింత చురుకుగా పనిచేయాలని సూచనలు ఇస్తున్నారని చెబుతున్నారుఅరకు పార్లమెంట్ పరిధిలో గిరిజన సమస్యలు, రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాలు ఎప్పుడూ ప్రధాన చర్చగా ఉంటాయి. ఈ సమస్యల పరిష్కారంపై ప్రజల్లో విశ్వాసం కల్పించగలిగితే రాజకీయంగా ప్రయోజనం ఉంటుందని జనసేన అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం ద్వారా తమ ప్రభావాన్ని పెంచుకోవాలని పార్టీ ప్రయత్నాలు చేస్తోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఇక వైసీపీ కూడా తన బలమైన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో లభించిన మద్దతును కొనసాగించేందుకు స్థానిక నాయకులు ప్రజలతో మరింత మమేకం అవుతున్నారని సమాచారం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా తమ ఆధిక్యాన్ని కొనసాగించాలని ఆ పార్టీ ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.రానున్న ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అరకు రాజకీయాలు మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాన పార్టీలతో పాటు కూటమి వ్యూహాలు కూడా ఈ ప్రాంత ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తే అరకు నియోజకవర్గంలో పోటీ గతంతో పోలిస్తే మరింత ఉత్కంఠభరితంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.అయితే అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమీకరణాలు, ఎన్నికల నాటికి మారే రాజకీయ పరిస్థితులు కూడా ఫలితాలపై ప్రభావం చూపే అంశాలుగా ఉంటాయి. అందుకే ఇప్పటి నుంచే అన్ని పార్టీలు తమ తమ వ్యూహాలను అమలు చేస్తూ ప్రజల్లో పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అరకు వంటి కీలక ప్రాంతాల్లో రాజకీయ పోటీ మరింత ఆసక్తికరంగా మారుతుండటంతో రానున్న రోజుల్లో అక్కడి పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కూడా ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



శంకుస్థాపనలతో సరా..19 ఏళ్లలో మూడోసారి

కడప, జూలై 2 వైఎస్సార్ కడప జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన కడప స్టీల్ ప్లాంట్ మరోసారి వార్తల్లోకి వచ్చింది. జూలై 3న ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ శంకుస్థాపన చేసేందుకు సిద్ధమవుతోంది. అయితే, 2007 నుంచి ఇప్పటివరకు వరుసగా వచ్చిన ముఖ్యమంత్రులంతా శంకుస్థాపనల మీద శంకుస్థాపనలు చేస్తూనే ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఒక్క ఇటుక కూడా పడకపోవడంపై రాయలసీమ వాసుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సారి వేయబోయే పునాది రాయి అయినా ప్రాజెక్టు పూర్తికి దారితీస్తుందా.. లేక గత చరిత్ర పునరావృతమవుతుందా? అన్న సంశయాలు వ్యక్తమవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. కానీ, విభజన జరిగి పన్నెండేళ్లు గడుస్తున్నా.. ప్రత్యేక హోదా, ఇతర విభజన హామీలతో పాటు కడప స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం ఇచ్చిన మాటను పూర్తిగా విస్మరించిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టడంలో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు విఫలమయ్యాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం చేతులెత్తేయడంతో, రాష్ట్ర ప్రభుత్వమే ఈ భారీ ప్రాజెక్టును మోయాల్సి వస్తోంది. దీంతో రాష్ట్ర ఖజానాపై వేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతోంది.కడప స్టీల్ ప్లాంట్ చరిత్రను గమనిస్తే.. ఇదొక శంకుస్థాపనల రికార్డుగా నిలిచిపోతుంది. 2007లో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రాహ్మణి స్టీల్స్ పేరుతో జమ్మలమడుగు వద్ద మొదటిసారి శంకుస్థాపన చేశారు. అది ముందుకు సాగలేదు. విభజన తర్వాత 2018లో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు సున్నిపెంట వద్ద శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారిన వెంటనే 2019 డిసెంబర్‌లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడప స్టీల్ ప్లాంట్‌కు మూడోసారి పునాది రాయి వేశారు.ఆయా కంపెనీల బోర్డులు మారడం, శంకుస్థాపనల శిలాఫలకాలు పడటమే తప్ప ప్రాజెక్టు మాత్రం అంగుళం కూడా ముందుకు కదల్లేదు. కడప స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రభుత్వాల చిత్తశుద్ధిపై ప్రతిపక్షాలు మరియు ప్రజాసంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. రాష్ట్రంలోకి వచ్చే ప్రైవేట్ స్టీల్ ప్రాజెక్టులకు మరియు ఇతర పారిశ్రామిక దిగ్గజాలకు వేల కోట్ల రూపాయల విలువైన భూములు, విద్యుత్, నీటి రాయితీలను గుమ్మరిస్తున్న పాలకులు.. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరగాల్సిన కడప స్టీల్ ప్లాంట్‌కు మాత్రం నిధులు కేటాయించడంలో వెనుకాడుతున్నారనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు జూలై 3న జరగబోయే శంకుస్థాపన అయినా రాయలసీమ నిరుద్యోగుల ఆశలను నిజం చేస్తుందో, లేక కేవలం ఎన్నికల, రాజకీయ ప్రచార అస్త్రంగానే మిగిలిపోతుందో కాలమే సమాధానం చెప్పాలి.

పెద్దిరెడ్డి, చెవిరెడ్డిలతో నెగ్గేదెలా

తిరుపతి,జూలై 2,వైసీపీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ పార్టీ బలం పుంజుకుంటున్నట్లు చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా సీనియర్ల మధ్య పెద్ద వైరం నడుస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతల మధ్య ఇప్పుడు విభేదాలు పతాక స్థాయికి చేరినట్లు టాక్ నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి ఆ ఇద్దరు నేతల విషయంలో ఎటు తేల్చుకోలేకపోతున్నట్లు తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు అంటేనే ముందుగా గుర్తొచ్చేది పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. మొన్నటి ఎన్నికల్లో ఆ జిల్లా నుంచి పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు గెలిచారు. అదే సమయంలో రోజాతో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి వారు ఓడిపోయారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి మాట నడిచేది చిత్తూరు జిల్లాలో. రాయలసీమలో సైతం ఆయన హవా ఉండేది. అటువంటిది ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత.. పెద్దిరెడ్డి కి వ్యతిరేకంగా చెవిరెడ్డి పావులు కదుపుతున్నట్లు ప్రచారంలో ఉంది.వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి హవా అంతా ఇంతా కాదు. ఏకంగా కుప్పంలో చంద్రబాబును, హిందూపురంలో బాలకృష్ణను ఓడించేందుకు ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. అదే సమయంలో సొంత పార్టీ వారు సైతం ఆయన కనుసన్నల్లో ఉండాల్సిందే. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పేవి కావు. అందుకే అప్పట్లో ఆర్కే రోజాతో పాటు చెవిరెడ్డి లాంటివారు పెద్దిరెడ్డి విషయంలో చాలా గౌరవభావంతో ఉండేవారు. దానికి ప్రధాన కారణం భయం. అయితే ఇప్పుడు వైసీపీ ఓడిపోయిన తర్వాత పెద్దిరెడ్డి విషయంలో వైసీపీ నేతల తీరు మారింది.ప్రధానంగా ఇప్పుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్రంగా విభేదిస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి రాయలసీమను చూసేవారు. ఆయన కుమారుడు మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి వెంట నిత్యం తాడేపల్లి కార్యాలయంలోనే ఉండేవారు. కానీ ఇప్పుడు మద్యం కుంభకోణం కేసు పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి విషయంలో పెద్దిరెడ్డి వైఖరి మారినట్లు ప్రచారంలో ఉంది. అదే సమయంలో తాడేపల్లి లో చేరారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. పెద్దిరెడ్డి ఫ్యామిలీ విషయంలో జగన్ చెవిరెడ్డి ఇస్తున్న సమాచారాన్ని నమ్ముతున్నారని పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం సాగుతోంది. దీంతో ఆ ఇద్దరు నేతల మధ్య విభేదాలు పతాక స్థాయికి చేరాయని.. ఆ ఇద్దరు నేతలను సర్ది చెప్పలేక జగన్మోహన్ రెడ్డి బాధపడుతున్నట్లు ప్రచారంలో ఉంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

నవంబర్ లో సీఐఐ సదస్సు

విశాఖపట్టణం, జూలై 2 ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త పంథాను ఎంచుకుంది. వచ్చే నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సన్నాహక సమీక్షా సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. ఈ సదస్సును గతానికి భిన్నంగా, వినూత్నంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈసారి భాగస్వామ్య సదస్సు కేవలం విశాఖపట్నానికే పరిమితం కాకుండా.. రాష్ట్రంలోని ఐదు ప్రధాన నగరాలైన విశాఖ, రాజమండ్రి లేదా కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిలలో ప్రాంతీయ భాగస్వామ్య సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఎంఓయూలు , పెట్టుబడుల సంతకాలే ధ్యేయం కాకుండా.. అంతర్జాతీయ స్థాయి జ్ఞానాన్ని పంచుకోవడం మీద ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఈ సదస్సుల ద్వారా యువతలో సరికొత్త ఆలోచనలను రేకెత్తించాలని, టెక్నాలజీ రంగంలో గ్లోబల్ ఛాంపియన్లుగా ఎదిగేలా గైడెన్స్ ఇవ్వాలని సూచించారు. విదేశీ ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో నిర్వహించే ఈ సదస్సులలో స్టార్టప్ కంపెనీలకు, సరికొత్త ఆవిష్కరణలకు అగ్రతాంబూలం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' ఆలోచనలకు ఈ వేదికలు ఊతమివ్వాలని.. నేటి తరం యువత భాగస్వామ్యాన్ని ఇందులో భారీగా పెంచాలని సూచించారు.ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు జూలై నుంచి సెప్టెంబర్ వరకు దేశ, విదేశాల్లో భారీగా రోడ్ షోలు నిర్వహించనున్నారు. దేశీయంగా ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, ముంబై, కోయంబత్తూర్, అహ్మదాబాద్, హైదరాబాద్ వంటి నగరాల్లో రోడ్ షోలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాల పరిశ్రమలకు అనుకూలమైన అవకాశాలు ఉన్నాయో ముందే బేరీజు వేసుకుని.. ఆయా ప్రాంతీయ సదస్సులలోనే నిర్దిష్టమైన ఎంఓయూలు కుదుర్చుకునేలా ఏర్పాట్లు చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే, అమరావతిలో 'సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్'ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ఈ సందర్భంగా వెల్లడించారు.పారిశ్రామిక ప్రగతితో పాటు పబ్లిక్ పాలసీలు, భవిష్యత్ ఫ్యూచరిస్టిక్ రంగాలపై ఈ సదస్సులో కీలక చర్చలు జరగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. కేవలం పరిశ్రమలే కాకుండా వ్యవసాయం, ఉద్యానవన రంగం, ప్రకృతి వ్యవసాయం, సర్క్యులర్ ఎకానమీ మరియు నేటి కార్పొరేట్ ప్రపంచానికి అవసరమైన 'స్ట్రెస్ ఫ్రీ వర్క్' వంటి వినూత్న అంశాలపై గ్లోబల్ నిపుణులు, ప్రముఖ యూనివర్సిటీల ప్రొఫెసర్లు చర్చించేలా ప్లాన్ చేయాలన్నారు.

ఈనెల 14 వరకు తెలంగాణ జర్నలిస్టు కేవీఆర్‌కు రిమాండ్

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో తెలంగాణ జర్నలిస్టు కేవీఆర్) కు బొబ్బిలి కోర్టు ఈనెల 14వ తేదీ వరకు రిమాండ్ విధించింది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బాడంగి పోలీసులు కేవీఆర్(కె వెంకటరామిరెడ్డి) ని అరెస్టు చేసి ఏపీలోని విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.గురువారం బొబ్బిలి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో బొబ్బిలి జైలుకుతరలించారు.భారతరాజ్యాంగం, ఏపీ నాయకులపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని కేవీఆర్‌పై విజయనగరం జిల్లా బాడంగి మాజీ సర్పంచ్ కండి రమేష్ ఏప్రిల్ 10న బాడంగి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉల్లి, వెల్లుల్లి తినడం మానేస్తే శరీరంలో కలిగే మార్పులు ఇవే!



ఉల్లి, వెల్లుల్లి మన ఆహారంలో ముఖ్యమైన భాగాలు. వీటిని తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోగనిరోధకశక్తిని పెంచుతాయి. గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, కొందరు వ్యక్తులు ధార్మిక కారణాలు, ఆరోగ్య సమస్యలు లేదా వ్యక్తిగత అభిరుచుల కారణంగా వీటిని తినడం మానేస్తారు. ఉల్లి, వెల్లుల్లి తినడం మానేయడం వల్ల కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఈ ప్రయోజనాలు మన శరీరానికి కొన్ని పద్ధతుల్లో సహాయపడవచ్చు. 1. జీర్ణవ్యవస్థ మెరుగుపాటు ఉల్లి, వెల్లుల్లి యంత్రణాహారాలు, అంటే పొటాషియం, ఇతర గ్యాస్ కలిగించే పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. కొన్ని వ్యక్తులకు ఇవి జీర్ణక్రియలో ఇబ్బందులు కలిగిస్తాయి, గ్యాస్ ఉత్పత్తి చేస్తాయి. ఈ పదార్థాలను ఆహారం నుంచి తొలగించడం ద్వారా జీర్ణక్రియ తేలికవుతుంది. "పేస్టు, బ్రష్‌ను పక్కన పెట్టేయండి.. ఈ ఒక్క పుల్లతో మీ దంతాల సమస్యలన్నీ మాయం!" 2. బలమైన శ్వాస ఉల్లి, వెల్లుల్లి అనేవి గట్టి వాసన కలిగి ఉంటాయి. ఇవి తిన్నపుడు నోటి వాసన, శరీరపు వాసన మారవచ్చు. కొంతమంది ఈ వాసనను అసౌకర్యంగా భావిస్తారు. వీటిని తినడం మానేస్తే, శ్వాస తేటగా మరియు గంధ రహితంగా ఉంటుంది. ఇది వ్యక్తిగత స్వభావాన్ని మెరుగుపరచే అంశం కావచ్చు. 3. ఆయుర్వేద దృష్టిలో ప్రశాంతత ఆయుర్వేదం ప్రకారం ఉల్లి, వెల్లుల్లి తమసిక భోజనాలుగా పరిగణించబడతాయి, ఇవి మనసుకు ఉద్రేకం, అస్థిరత కలిగిస్తాయని విశ్వాసం. కొందరు యోగికులు, ధ్యానం చేయువారు లేదా ఆధ్యాత్మికంగా జీవించేవారు వీటిని తినడం మానుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతను సాధించగలమని భావిస్తారు. 4. ప్రముఖ ఆహారంలో సంస్కారం కొన్ని ప్రత్యేక ఆహార ప్రణాళికలు, ముఖ్యంగా సాత్విక ఆహారం (ఆహారాన్ని స్వచ్ఛమైన, శాంతి కరమైన తీరు కోసం రూపొందించబడిన ఆహారం) ఉల్లి, వెల్లుల్లి లాంటి పదార్థాలను మానుకోవడానికి ప్రోత్సహిస్తాయి. సాత్విక ఆహారం ఆచరిస్తే శరీరంలో పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుందని, శాంతి దానిస్తుందని భావిస్తారు. "తేనె స్వచ్ఛమైనదా? నకిలీదా? అని తెలుసుకోవడం ఎలా?"తాడో పేడో తేల్చుకొనున్న 5. హార్మోన్ల అసమతుల్యత నివారణ కొందరు వ్యక్తులు హార్మోన్ల అసమతుల్యతతో బాధపడుతుంటారు, ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు. ఉల్లిలో ఉండే కొన్ని రసాయనాలు కొందరికి హార్మోన్ల అసమతుల్యతకు దారితీసే అవకాశాలు ఉన్నట్లు కొందరు నిపుణులు పేర్కొంటారు. 6. చర్మ సంరక్షణ వెల్లుల్లి తినేవారిలో కొందరికి చర్మం మీద ఒల్లు, మచ్చలు వంటి సమస్యలు రావడం సాధారణం. వెల్లుల్లిలో ఉండే ఘాటైన రసాయనాలు కొందరికి చర్మ సమస్యలు కలిగించవచ్చు. ఈ పదార్థాలను తీసుకోకుండా ఉంటే చర్మం మెరుగ్గా మారుతుంది.

తరచూ బ్రాయిలర్ చికెన్ తింటే స్త్రీ, పురుషుల్లో సంతాన సమస్యలు వస్తాయా?

బ్రాయిలర్ చికెన్ తినడం వల్ల స్త్రీ పురుషుల్లో సంతాన సమస్యలు వస్తాయా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. మారుతున్న జీవనశైలి నేపథ్యంలో, అనేక మంది సంతాన సమస్యలతో బాధపడుతున్నారు. దీని కారణం ఆహారపు అలవాట్లలో మార్పులు, పర్యావరణం, జీవనశైలి, పోషకాహార లోపం మొదలైనవి. కానీ బ్రాయిలర్ చికెన్ మీద ప్రత్యేకంగా చూపబడుతున్న ప్రాధాన్యత, అనేక అనుమానాలను రేకెత్తిస్తోంది. బ్రాయిలర్ చికెన్, సహజంగా పెంచబడే కోళ్ల కంటే వేగంగా పెరుగుతాయి. వీటి పెరుగుదలకు హార్మోన్లు, యాంటీబయోటిక్లు వంటి రసాయనాలు వినియోగించటం ద్వారా బరువు, మాంసం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. కానీ ఈ రసాయనాలు మన శరీరంలోకి వెళ్ళినపుడు హార్మోన్ల అనమతుల్యతను కలిగించవచ్చని పరిశోధనల్లో తేలింది. హార్మోన్ల అనమతుల్యత, స్త్రీ పురుషుల్లో సంతాన సమస్యలకు దారితీస్తుంది. "రాగి సంగటిని నాటు కోడితో కలిపి తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి" స్త్రీల్లో ప్రభావం స్త్రీలలో అధికంగా ఈ రసాయనాలు ప్రదర్శించే ప్రభావం పీరియడ్స్ ఆలస్యం, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఖఅూా ఉన్న స్త్రీలు గర్భం దాల్చేందుకు కష్టంగా మారవచ్చు. హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఈ సమస్యలు తలెత్తవచ్చు. పురుషుల్లో ప్రభావం పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గించడం, స్పెర్మ్ క్వాలిటీ తగ్గడం లాంటి సమస్యలు కనిపించవచ్చు. ఇది పురుషులలో సంతాన సామర్థ్యాన్ని తగ్గించే అవకాశముంది. ఈ సమస్యకు కూడా హార్మోన్లు, రసాయనాలు కలిగించే ప్రభావం కారణం కావచ్చని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆధారాలు, పరిశోధనలు ఇప్పటి వరకు నిర్వహించిన కొన్ని పరిశోధనలు బ్రాయిలర్ చికెన్ మీద హార్మోన్లు, యాంటీబయోటిక్స్ ప్రభావం ఉందని చెబుతున్నాయి, కానీ పూర్తి స్థాయిలో నిర్ధారణ కాలేదు. ఈ పరిశోధనలు కొన్ని దేశాలలో మాత్రమే జరిగాయి. చాలా సందర్భాలలో ఆ పరిశోధనలు నిర్దిష్ట పరిస్థితులకు మాత్రమే పరిమితం అయ్యాయి. అయితే హార్మోన్లు ఇంజెక్ట్ చేసిన కోళ్ల మాంసం అధికంగా తినడం వల్ల హార్మోన్ల అసమతుల్యత వచ్చి సంతాన సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. "చికెన్ తిన్న తర్వాత ఇవి అసలే తినొద్దు!" సురక్షితమైన ప్రత్యామ్నాయం సహజంగా పెంచిన చికెన్ (దేశీ కోడి) మాంసం తీసుకోవడం ఒక మంచి ప్రత్యామ్నాయంగా భావించవచ్చు. బ్రాయిలర్ చికెన్ తీసుకోకుండా దేశీ కోడి తీసుకుంటే, హార్మోన్ల సమస్య తగ్గించే అవకాశం ఉంటుంది. అలాగే, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం వంటి వాటి ద్వారా సంతాన సమస్యలను తగ్గించుకోవచ్చు. బ్రాయిలర్ చికెన్ తినడం వల్ల సంతాన సమస్యలు వస్తాయని చెప్పడానికి పూర్తి ఆధారాలు లేకపోయినప్పటికీ, శ్రద్ధ తీసుకోవడం మంచిది.



జున్ను పాలు తాగుతున్నారా..?

జున్ను పాలు అంటే ఆవు లేదా గేదె ప్రసవించిన తర్వాత మొదటి కొన్ని రోజుల్లో వచ్చే పాలు. ఇది సాధారణ పాల కంటే చాలా పోషక విలువలు కలిగి ఉంటుంది. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. జున్ను పాలు ఎలా తయారు చేసుకోవచ్చు? జున్ను పాలు ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. ఇందుకు ఆవు లేదా గేదె ప్రసవించిన తర్వాత మొదటి కొన్ని రోజుల్లో వచ్చే పాలను ఉపయోగించాలి. ఈ పాలను కొద్దిగా వేడి చేసి, చల్లబరిచి తాగాలి. పాలతో కలిపి ఈ విరుద్ధ ఆహారాలు అస్సలు తీసుకోకండి.. డేంజర్" జున్ను పాల ప్రయోజనాలు: జున్ను పాలలో ఉండే యాంటీబాడీలు శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తాయి. ముఖ్యంగా శిశువులకు ఇది చాలా ముఖ్యం.జున్ను పాలు జీర్ణవ్యవస్థను బలపరుస్తాయి. దీని వల్ల దహనం తగ్గుతుంది.బరువు తక్కువగా ఉన్న వారికి జున్ను పాలు చాలా ఉపయోగకరం. ఇందులో ఉండే కొవ్వులు శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. జున్ను పాలలో ఉండే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది.జున్ను పాలు చర్మాన్ని మృదువుగా మరియు మెరిసేలా చేస్తాయి. జున్ను పాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు: జున్ను పాలు చాలా పోషక విలువలు కలిగి ఉన్నప్పటికీ, అన్నింటికీ మితం అనేది ముఖ్యం. ఎక్కువగా తీసుకుంటే కొన్ని నష్టాలు కూడా ఉండవచ్చు. జున్ను పాలలో కొవ్వు మరియు కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరగడానికి, కొలెస్ట్రాల్ పెరగడానికి కారణమవుతుంది. ఇది గుండె జబ్బులు రావడానికి ప్రమాదాన్ని పెంచుతుంది.కొంతమందికి జున్ను పాలు అజీర్ణం, గ్యాస్, అతిసారం వంటి జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. ల్యాక్టోస్ అసహనం ఉన్నవారు జున్ను పాలు తాగితే వారికి అతిసారం, వాయువు, ఉబ్బరం వంటి సమస్యలు తీవ్రంగా ఉంటాయి.కొన్ని వ్యాధులకు ప్రమాదం: కిడ్నీ సమస్యలు, హై బీపీ ఉన్నవారు జున్ను పాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు.. తాడో పేడో తేల్చుకొనున్న ఆ ఎంత తీసుకోవాలి? ఒక రోజుకు ఎంత జున్ను పాలు తాగాలో మీ ఆరోగ్యం, వయస్సు, శారీరక కార్యకలాపాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది.మీ ఆహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలు జున్ను పాలను తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. "40ఏళ్ళు దాటిన మహిళలకు అలెర్ట్: మీ ఫిట్నెస్ తో పాటు యవ్వనంగా ఉంచే ఫుడ్స్ " ముఖ్యమైన విషయం: ఏ ఆహారమైనా అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. జున్ను పాలు కూడా అంతే. అందుకే, మీ ఆహారంలో జున్ను పాలను సమతుల్యంగా చేర్చుకోవడం ముఖ్యం. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.



ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ చిగురు తింటే చాలు సర్వరోగాలు మాయం !!



వేప చెట్టు ఔషధ గుణాలతో ప్రసిద్ధి పొందింది. వేప చిగురును ఆయుర్వేదం సర్వరోగ నివారిణిగా పరిగణిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేప చిగురు తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. వేప పత్రాల్లో ఉండే యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వేప చిగురు తీసుకోవడం అనేది పూర్వం కాలం నుంచే ఆచరణలో ఉన్న ఆరోగ్యకరమైన పద్ధతి. 1. శరీర శుద్ధి వేప చిగురు తినడం శరీర శుద్ధి కోసం ఉత్తమ మార్గంగా భావిస్తారు. వేపలో నేచురల్ డీటాక్సిఫైయింగ్ గుణాలు ఉండడం వలన, రక్తం శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వేప చిగురు తీసుకోవడం వల్ల, శరీరంలో ఉన్న హానికరమైన టాక్సిన్లు బయటకు వెళ్లి రక్తం స్వచ్ఛంగా మారుతుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా మరియు నిగారింపు కలిగినట్లు కనపడుతుంది. "తేనె స్వచ్ఛమైనదా? నకిలీదా? అని తెలుసుకోవడం ఎలా?" 2. ఇన్ఫెక్షన్ నివారణ వేపలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉండటం వలన, శరీరంలో హానికరమైన బ్యాక్టీరియా మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. ఉదయం వేప చిగురు తినడం ద్వారా శరీర రోగ నిరోధక శక్తి పెరిగి, ఇన్ఫెక్షన్లకు బలమైన నిరోధక శక్తిని ఏర్పరుస్తుంది. 3. రోగ నిరోధక శక్తి పెరుగుదల వేప చిగురు తీసుకోవడం రోగ నిరోధక శక్తిని పెంచడంలో చాలా ఉపయోగపడుతుంది. వేపలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, శరీరాన్ని రోగాలకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని ఇస్తాయి. తద్వారా, పలు రకాల వైరల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. దీనివల్ల తరచుగా జలుబు, జ్వరాలు రావడం తగ్గుతుంది. 4. జీర్ణక్రియ మెరుగ్గా ఉండటానికి వేప చిగురు తినడం జీర్ణక్రియను సాఫీగా నిర్వహించడానికి సహాయపడుతుంది. వేపలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, ఆంత్రములలో క్రమంగా సంయమనం కలిగించడం ద్వారా జీర్ణ సంబంధమైన సమస్యలు తగ్గుతాయి. ఉదయాన్నే వేప చిగురు తినడం వల్ల, గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గి, ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. "చేపలతో పాటు కలిపి తినకూడని ఆహార పదార్థాలు ఇవే!" జూ .. తాడో పేడో తేల్చుకొనున్న 5. చర్మ ఆరోగ్యం మెరుగుదల వేప చిగురులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఔషధ గుణాలు చర్మానికి చాలా మేలు చేస్తాయి. ఈ గుణాలు చర్మ కణాలను రక్షించి, చర్మం పై ముడతలు మరియు ఇతర సమస్యలను తగ్గిస్తాయి. ఖాళీ కడుపుతో వేప చిగురు తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మరియు ఆరోగ్యంగా ఉంటుంది. 6. బరువు తగ్గడంలో సహాయం వేప చిగురు అనేది ప్రాకృతిక డీటాక్సిఫైయర్. ఇది శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. వేపలో ఉండే ప్రత్యేక గుణాలు లిపిడ్ సులభంగా కరిగేలా చేస్తాయి, తద్వారా సులువుగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. 7. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ వేప చిగురును ఉదయం తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేపలో ఉన్న రసాయనాలు రక్తంలో ఇన్సులిన్ స్థాయిలను క్రమబద్ధం చేయడంలో సహాయపడతాయి. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచిది. "ఒనీనిణ ఒతిటవ: పెళ్లి, బీరుపై 105 ఏళ్ల బామ్మ కీలక కామెంట్స్.. లాంగ్ లైఫ్ సీక్రెట్స్ రివీల్" 8. నోటిలో ఆరోగ్యం వేప చిగురును నమలడం వలన నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించి, దంత సమస్యలను నివారిస్తాయి. ప్రతి ఉదయం వేప చిగురు తినడం వలన నోటి సుగంధం మెరుగుపడి, దంతాలు, దంతముల వద్ద సమస్యలు తగ్గుతాయి. 9. మెదడు ఆరోగ్యం వేపలో కొన్ని ప్రత్యేక రసాయనాలు మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. వేప చిగురును ఖాళీ కడుపుతో తినడం ద్వారా మెదడు కణాలు ఉత్తేజితమై మెరుగైన స్థితిలో పనిచేస్తాయి. దీని వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండి, మెదడు చురుకుగా ఉంటుంది. అంతిమంగా, ఖాళీ కడుపుతో వేప చిగురు తినడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, దీన్ని ప్రతి రోజు కొంతమందికి అసౌకర్యం కలిగించే అవకాశం కూడా ఉంది కాబట్టి, ప్రతిరోజు కాకుండా వారంలో కొన్ని రోజులే తీసుకోవడం ఉత్తమం

ర్యాంప్ వాక్‌లో మోడల్స్ ఎందుకు నవ్వరో తెలుసా..?

ర్యాంప్ వాక్ అంటే ఫ్యాషన్ షోలలో మోడల్స్ చేసే నడక. ఇది కేవలం నడక మాత్రమే కాదు, ఓ కళ. మోడల్స్ తమ శరీర భాష, ముఖ కవళికలతో ఆ దుస్తులను ఎంత అందంగా ప్రదర్శిస్తారో అంతే అందంగా ర్యాంప్ వాక్ కూడా ఉంటుంది. మోడల్స్ ప్రతి అడుగు వేసేటప్పుడు, తిరిగేటప్పుడు, ఆగుతూ చేసే పోజులు చాలా ముఖ్యం. ఈ పోజుల ద్వారా దుస్తుల విశేషాలను బాగా చూపించవచ్చు.నడకలోని ప్రతి చలనం కూడా అర్థవంతంగా ఉండాలి. అది కేవలం నడక మాత్రమే కాదు, దుస్తులతో కలిసిపోయి ఒక కథ చెప్పాలి.ర్యాంప్‌పై నడుస్తున్నప్పుడు మోడల్స్‌లో ఆత్మవిశ్వాసం కనిపించాలి. అప్పుడు వారి అందం మరింత ఆకట్టుకుంటుంది. ముఖంలోని భావాలు కూడా ర్యాంప్ వాక్‌లో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కొన్నిసార్లు ఒక చిరునవ్వు లేదా కళ్ళలోని మెరుపు కూడా దుస్తులను మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. టజీ "బెంగళూరు రేవ్ పార్టీలో సెక్స్ దందా.. అనుమానాలకు కారణాలివే" అయితే ర్యాంప్ వాక్‌లో మోడల్స్ అస్సలు నవ్వరు. దీనికి అనేక కారణాలున్నాయి. వాటిని ఓసారి పరిశీలిస్తే.. బట్టలపై దృష్టి: ర్యాంప్ వాక్‌లో ప్రధాన లక్ష్యం బట్టలను ప్రదర్శించడం. మోడల్స్ నవ్వితే, ప్రేక్షకుల దృష్టి బట్టల నుండి వారి ముఖాలపైకి మళ్లే అవకాశం ఉంది. కాబట్టి, బట్టలపై దృష్టి నిలపడానికి మోడల్స్ తటస్థమైన ముఖభావాలను ఉంచుతారు. ఫ్యాషన్‌లో గంభీరత: ఫ్యాషన్ ప్రపంచంలో గంభీరతకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఖరీదైన బట్టలు, హై ఫ్యాషన్ డిజైన్‌లు, అన్నీ కలిసి ఒక గంభీరమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఈ వాతావరణానికి నవ్వు కంటే తీవ్రమైన ముఖభావాలు బాగా సరిపోతాయి. కొత్త ట్రెండ్‌లు: మోడల్స్ ఎల్లప్పుడూ కొత్త ట్రెండ్‌లను ప్రదర్శిస్తారు. కొన్నిసార్లు వారు ధరించే బట్టలు చాలా వింతగా లేదా అసాధారణంగా ఉండవచ్చు. ఈ సందర్భాల్లో, మోడల్స్ తమను తాము అంగీకరించి, ఆత్మవిశ్వాసంగా ఉండటానికి తీవ్రమైన ముఖభావాలను ఉపయోగిస్తారు. భావోద్వేగాల నియంత్రణ: మోడల్స్ తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడం నేర్చుకోవాలి. ర్యాంప్ వాక్‌లో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే, వారు తమను తాము కోల్పోకుండా ఉండాలి. తీవ్రమైన ముఖభావాలు ఈ విషయంలో వారికి సహాయపడతాయి. కొన్నిసార్లు మోడల్స్ ఉత్పత్తులను ప్రచారం చేస్తారు. ఈ సందర్భాల్లో, మోడల్స్ భావవ్యక్తీకరణ చేస్తే, ప్రేక్షకుల దృష్టి ఉత్పత్తుల నుండి మోడల్స్‌పైకి మళ్లే అవకాశం ఉంది.



స్పోర్ట్స్ న్యూస్

హార్దిక్ పాండ్యా కోసం రేసులో 7 ఐపీఎల్ ఫ్రాంచైజీలు..! లైట్ తీసుకున్న ఆ రెండూ..!

ముంబై ఇండియన్స్ సారథి, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఆ ఫ్రాంచైజీని వీడనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ తదుపరి సీజన్‌కు ముందు ఈ పరిణామం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2015లో ముంబైతో ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆయన, 2021 వరకు అదే జట్టులో కొనసాగారు. ఆ తర్వాత కొత్త జట్టు గుజరాత్ టైటాన్స్‌కు సారథిగా వ్యవహరించి, మళ్లీ ముంబైకి కెప్టెన్‌గా తిరిగొచ్చారు. హార్దిక్ నాయకత్వంలోని మూడు ఐపీఎల్ సీజన్లలో ముంబై జట్టు వరుసగా 10, 3, 9 స్థానాల్లో ముగించింది. హార్దిక్ కోసం 7 ఫ్రాంచైజీల పోటీ తాజా సమాచార ప్రకారం, హార్దిక్‌ను దక్కించుకోవడానికి మొత్తం ఏడు ఫ్రాంచైజీలు తీవ్ర ఆసక్తి చూపుతున్నాయి. ఈ బదిలీ రేసులో చెన్నై సూపర్ కింగ్స్ ముందుండగా, కోల్‌కతా నైట్ రైడర్స్ గట్టి పోటీ ఇస్తోంది. రాజస్థాన్ రాయల్స్ కూడా హార్దిక్ కోసం గట్టిగానే ప్రయత్నిస్తోంది. అయితే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రమే ఈ స్టార్ ఆల్‌రౌండర్ రేసులో లేవని తెలుస్తోంది. ఈ ఆల్‌రౌండర్‌ను దక్కించుకునేందుకు భారీ వ్యయంతో కూడిన ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. బెంగళూరుకు మారిన హార్దిక్ శిక్షణ కేంద్రం మరోవైపు, హార్దిక్ పాండ్య తన నివాసాన్ని శాశ్వతంగా బెంగళూరుకు మార్చారు. నగర శివార్లలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని, బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ని తన శాశ్వత శిక్షణా కేంద్రంగా ఎంచుకున్నారు. సాధారణంగా టీమిండియా ఆటగాళ్లు గాయాల నుంచి కోలుకోవడానికి లేదా ఫిట్‌నెస్ పరీక్షల కోసమే సీఓఈని సందర్శిస్తుంటారు. కానీ, తన కెరీర్ ముగిసే వరకు అక్కడే నిరంతరం ప్రాక్టీస్ చేయాలని హార్దిక్ నిర్ణయించుకోవడం విశేషం. ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి భారత క్రికెటర్ ఆయనే. హార్దిక్ గాయాల చిట్టా గత పదేళ్లుగా ముంబైలో నివసిస్తున్న హార్దిక్, సాధారణంగా ఘన్సోలిలోని ముంబై ఇండియన్స్ అకాడమీలోనే శిక్షణ పొందేవాడు. అయితే, ముంబైలోని లోయర్ పరేల్ నివాసం నుండి ప్రతిరోజూ ప్రయాణించడం ఇబ్బందిగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం తొడ కండరాల గాయం (క్వాడ్రిసెప్స్) నుంచి కోలుకుంటున్న 32 ఏళ్ల హార్దిక్, గత ఆరు నెలలుగా బెంగళూరులోని సీఓఈలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. గాయం కారణంగానే ఆయన యూకే పర్యటనకు కూడా దూరమయ్యారు. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న ఆటగాడిగా హార్దిక్‌కు సీఓఈలో గాయాల నిర్వహణ నుంచి నైపుణ్యాల శిక్షణ వరకు అన్ని రకాల ప్రపంచ స్థాయి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. ఐపీఎల్ లేదా జాతీయ జట్టు బాధ్యతలు లేని సమయంలో ఆయన బెంగళూరులోనే గడపనున్నారు. అటు ఐపీఎల్ బదిలీలు, ఇటు నివాసం మార్పుతో హార్దిక్ పాండ్య కెరీర్‌లో ఒక సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ఈ కొత్త మార్పులు ఆయన భవిష్యత్తు ప్రదర్శనపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి.



టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ అరుదైన రికార్డు..

న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20 క్రికెట్‌లో అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా బుధవారం చెస్టర్-లె-స్ట్రీట్‌లోని రివర్‌సైడ్ గ్రౌండ్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ.. అతి తక్కువ బంతుల్లోనే 100 టీ20 సిక్సర్లు పూర్తి చేసి చరిత్ర పుటల్లోకి తన పేరును లిఖించుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ బ్యాటర్ ఎవిన్ లూయిస్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. అభిషేక్, ఈ మైలురాయిని చేరుకోవడానికి 785 బంతులు ఎదుర్కోగా.. ఎవిన్ లూయిస్‌కు 789 బంతులు ఆడాడు. ంశ్రీబనీ ఖీవజీట - రావణ్‌ను మాకు అప్పగించాలి.. లేదా కఠినంగా శిక్షించాలి: జనసేన నేతలు ంటలవతీబితిబవఎవనిబి అలాగే, టీ20 అంతర్జాతీయ ఫార్మాట్‌లో 100 సిక్సర్లు బాదిన ఐదవ భారత బ్యాటర్‌గా కూడా అభిషేక్ నిలిచాడు. ఈ జాబితాలో 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మ(205), సూర్యకుమార్ యాదవ్ (179), హార్దిక్ పాండ్యా (126), విరాట్ కోహ్లీ (124)లు అభిషేక్ కంటే ముందున్నారు. మరిన్ని కనుగొనండి టెక్ ట్రెండ్స్ బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ కెరీర్ గైడెన్స్ ఇక, మ్యాచ్ విషయానికి వస్తే.. ఇంగ్లాండ్- భారత్ మధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ కు దిగిన టీమిండియా 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 189 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ 59 పరుగులు, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 68 పరుగులు, శివమ్ దూబే అజేయంగా 41 పరుగులతో రాణించారు. అనంతరం ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ కు దిగకముందే వర్షం పెరగడం.. ఆగకుండా కురవడంతో మ్యాచ్ ను రద్దు చేశారు.



మెక్సికో 40 ఏండ్ల తర్వాత.. ఈక్వెడార్‌పై గెలిచి ప్రిక్వార్టర్స్‌కుసుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఆతిథ్య జట్టు

మెక్సికో సిటీ: సాకర్ ప్రపంచకప్‌లో 40 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత మెక్సికో ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకుంది. గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయాలతో దుమ్మురేపిన సహ ఆతిథ్య దేశం నాకౌట్‌లోనూ అదే జోరు కొనసాగించింది. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం జరిగిన రౌండ్-32లో మెక్సికో 2-0తో ఈక్వెడార్‌ను ఓడించి నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించింది. 1986 తర్వాత మెక్సికో జట్టు ప్రిక్వార్టర్స్‌కు చేరడం ఇదే తొలిసారి. ఆ ప్రపంచకప్ తర్వాత వరుసగా ఏడుసార్లూ రౌండ్-32లోనే నిష్క్రమించిన మెక్సికో స్వదేశంలో మాత్రం ఆ అడ్డుగోడను అధిగమించింది. జులియన్ క్వినోన్స్ (22వ నిమిషంలో), రవుల్ హిమనెజ్ (31 వ) చెరో గోల్ కొట్టి తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు.సొంత అభిమానుల నడుమ నాకౌట్ బరిలోకి దిగిన మెక్సికో.. తొలి అర్ధభాగంలోనే ప్రత్యర్థిపై పూర్తిస్థాయి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. గత సౌదీ ప్రో లీగ్‌లో అత్యధిక గోల్స్‌తో ఆకట్టుకున్న ఫార్వర్డ్ జులియన్.. బాక్స్ వెలుపలి నుంచి గోల్ కొట్టి మెక్సికోను ఆధిక్యంలోకి తెచ్చాడు. ఆ వెంటనే స్టార్ స్ట్రైకర్ హిమనెజ్ సైతం గోల్ చేశాడు. మ్యాచ్ మొత్తంలో మెక్సికో కంటే బంతిని తమ అధీనంలోనే ఉంచుకున్న ఈక్వెడార్.. గోల్ కొట్టడంలో మాత్రం విఫలమైంది. ఆ జట్టు ఏడుసార్లు మెక్సికో గోల్‌పోస్ట్‌పై దాడులకు దిగినా అవి ఫలించలేదు. మెక్సికో 15 సార్లు గోల్‌కు యత్నించి రెండుసార్లు సఫలమైంది. 1986లో మెక్సికో ప్రిక్వార్టర్స్ ఆడినప్పుడు మిడ్‌ఫీల్డర్‌గా ఉన్న జేవియర్ ప్రస్తుతం ఆ జట్టు కోచ్‌గా ఉండటం విశేషం.



వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఖాయమా.. జట్టు కూర్పు ఇలా ఉంటుందా..



పదిహేనేళ్ల సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అతడిని బెంచ్‌కే పరిమితం చేసిన టీమ్ మేనేజ్‌మెంట్ తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ-20 మ్యాచ్‌లో కూడా అవకాశం ఇవ్వలేదు. అయితే వైభవ్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానుల నుంచే కాదు.. మాజీ క్రికెటర్ల నుంచి కూడా డిమాండ్లు వస్తున్నాయివైభవ్‌ను ఎక్కువ కాలం బెంచ్‌కే పరిమితం చేస్తే అతడిపై ఒత్తిడి పెరగడం ఖాయమని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, జులై 4వ తేదీన మాంచెస్టర్‌లో జరగనున్న రెండో టీ20 మ్యాచ్‌లో వైభవ్ ఆడే సూచనలు కనిపిస్తున్నాయి. జట్టులో కొన్ని కీలక మార్పులు చేసి వైభవ్‌ను ఆడించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. మాంచెస్టర్ టీ20లో అభిషేక్‌తో పాటు వైభవ్‌ను ఓపెనింగ్‌కు పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఓపెనర్‌గా ఆడుతున్న సంజూ శాంసన్‌ను మూడో స్థానంలో పంపుతారని సమాచారం ఇక, ఇషాన్ కిషన్‌ను నాలుగు లేదా ఐదో స్థానంలో ఆడించాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందట . బ్యాటింగ్ ఆర్డర్‌తో పాటు స్పిన్ విభాగంలో కూడా మార్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. వైస్ కెప్టెన్ తిలక్ వర్మకు విశ్రాంతినిచ్చి, అదనపు బౌలర్‌ను బరిలోకి దించే విషయాన్ని జట్టు యాజమాన్యం పరిశీలిస్తున్నట్టు సమాచారం. బ్యాటింగ్‌తో పాటు స్పిన్ బౌలింగ్ కూడా చేయగలిగే వాషింగ్టన్ సుందర్‌ను ఆడించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోందట.

మెస్సీకి ఒక న్యాయం.. బలోగన్‌కు మరో న్యాయమా.. అభిమానుల ఆగ్రహం..



బోస్నియాతో జరిగిన మ్యాచ్‌లో అమెరికా స్టార్ ఫార్వర్డ్ స్ట్రైకర్ ఫొలారిన్ బలోగన్‌కు రిఫరీ రెడ్ కార్డు చూపించడంపై వివాదం మొదలైంది. ప్రత్యర్థి ఆటగాడిపై చేసిన టాకిల్‌ను పరిశీలించిన రిఫరీ బలోగన్‌కు రెడ్ కార్డు చూపించారు. దీంతో అమెరికా జట్టు పదిమందితోనే మ్యాచ్ పూర్తి చేయాల్సి వచ్చింది. అయినప్పటికీ అమెరికా 2-0తో విజయం సాధించి తదుపరి దశకు అర్హత సాధించింది. అయితే ఈ రెడ్ కార్డు నిర్ణయంపై అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారుఈ టోర్నీలో ఒక మ్యాచ్‌లో అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ కూడా దాదాపు ఇదే తరహాలో ప్రత్యర్థి ఆటగాడిని టాకిల్ చేశాడు. అయితే మెస్సీకి రిఫరీ ఎలాంటి శిక్షనూ విధించలేదు. అదే తరహా ఘటనలో బలోగన్‌కు మాత్రం రెడ్ కార్డు చూపించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రముఖ ఫుట్‌బాల్ విశ్లేషకులు కూడా ఈ నిర్ణయం చాలా కఠినంగా ఉందని అభిప్రాయపడుతున్నారు. అందరికీ ఒకే తరహా నిబంధనలు ఉండాలని, స్టార్ ఆటగాళ్లకు ప్రత్యేక మినహాయింపులు ఇవ్వకూడదని అభిమానులు పోస్టులు పెడుతున్నారు బలోగన్‌కు రెడ్ కార్డు పడటంతో అతడు తదుపరి నాకౌట్ మ్యాచ్‌కు దూరం కానున్నాడు ఇది అమెరికా జట్టుకు భారీ ఎదురుదెబ్బగా మారింది. ఏదేమైనా, ఫిఫా రిఫరీల నిర్ణయాలపై మరోసారి చర్చ మొదలైంది. టోర్నమెంట్‌లో ఒకే తరహా ఫౌల్స్‌కు వేర్వేరు నిర్ణయాలు రావడంపై ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సూపర్‌మ్యాన్‌లా ఎగిరి సంజూను ఔట్ చేసిన టామ్ బాంటన్.. వైరల్‌గా మారిన అద్భుత క్యాచ్!

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య చెస్టర్-లె-స్ట్రీట్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్ వర్షం కారణంగా ఫలితం తేలకుండానే ముగిసింది. టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 189 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ ప్రారంభమయ్యేలోపే వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. అయితే మ్యాచ్ ఫలితం కంటే ఎక్కువగా ఓ అద్భుతమైన క్యాచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇంగ్లాండ్ ఫీల్డర్ టామ్ బాంటన్ సూపర్‌మాన్ తరహాలో గాల్లోకి ఎగిరి పట్టిన క్యాచ్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ క్యాచ్‌కు బలైన ఆటగాడు టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్ కావడం మరింత చర్చనీయాంశమైంది.గత రెండు మ్యాచ్‌ల్లోనూ ఆశించిన ప్రదర్శన చేయలేకపోయిన సంజూ శాంసన్ ఈ మ్యాచ్‌లోనైనా రాణించాలని భావించాడు. కానీ అతని ఇన్నింగ్స్ కేవలం ఒక్క పరుగు వద్దే ముగిసింది. బౌండరీ వైపు దూసుకెళు న్నట్లు కనిపించిన బంతిని టామ్ బాంటన్ అద్భుతమైన టైమింగ్‌తో గాల్లోకి డైవ్ చేస్తూ అందుకోవడంతో సంజూ నిరాశగా పెవిలియన్ చేరాల్సి వచ్చింది. ప్రస్తుతం సంజూ శాంసన్‌పై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఈ వికెట్ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. బెంచ్‌పై యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అవకాశం కోసం ఎదురుచూస్తుండటంతో, సంజూ తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే భారీ ఇన్నింగ్స్ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ అద్భుత క్యాచ్ అతని ప్రయత్నాలకు బ్రేక్ వేసింది.టామ్ బాంటన్ పట్టిన ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "సూపర్‌మ్యాన్‌లా ఎగిరి క్యాచ్ పట్టాడు", "మనిషివా.. పక్షివా?" అంటూ క్రికెట్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. మ్యాచ్‌కు ఫలితం రాకపోయినా, బాంటన్ అద్భుత ఫీల్డింగ్ మాత్రం అభిమానులకు చిరకాలం గుర్తుండిపోయే క్షణంగా నిలిచిపోయింది.



సినిమా

మకుటం' మూవీ లో 'నచ్చాకే వచ్చేరా' సాంగ్ లాంచ్



సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద 99వ ప్రాజెక్ట్‌గా విశాల్ హీరోగా, దర్శకుడిగా చేస్తున్న చిత్రం 'మకుటం'. స్వర్గీయ ఆర్ బీ చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి, దుషార విజయన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి వచ్చిన టీజర్, ఫస్ట్ సింగిల్ 'ది రైజ్ అఫ్ లింగా' అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఆదివారం (జూన్ 28) నాడు సెకండ్ సింగిల్ 'నచ్చాకే వచ్చేరా' అనే పాటను విడుదల చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో..

×విశాల్ మాట్లాడుతూ× .. "మకుటం'తో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతోన్నందుకు ఆనందంగా ఉంది. ఈ సారి దర్శకుడిగా మారి ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాను. 'శివ' చూసిన తరువాత దర్శకుడిగా మారాలని ఫిక్స్ అయ్యాను. ఇన్నాళ్లకు ఆ కోరిక నెరవేరింది. ఈరోజు ఆర్‌బీ చౌదరి గారిని నేను మిస్ అవుతున్నాను. 99వ ప్రాజెక్ట్ బాధ్యతల్ని ఆయన నాకు ఇచ్చారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీకి దర్శకుడిగా మారాను. ఆయన నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానే అనుకుంటున్నాను. ఆయన బ్యానర్ నుంచి పరిచయం అయిన దర్శకుల్లో నేను 45వ వ్యక్తిని. సుబ్రహ్మణ్యం గారు నా మీద పెట్టుకున్న నమ్మకంతోనే 'మకుటం' ఈ స్థాయి వరకు వచ్చింది. ఈ మూవీ కోసమే ఏడాదిపాటుగా నా పర్సనల్ విషయాల్ని పక్కన పెట్టాను. నాకు ఈ ప్రయాణంలో సాయి ధన్సిక ఎంతో అండగా నిలిచారు. 'లింగా' పాట మంచి హిట్ అయింది. అందులో నన్ను సింగర్‌గా చేయడం జీవీ ప్రకాష్ తీసుకున్న రిస్క్ (నవ్వుతూ). 'నచ్చాకే వచ్చేరా' పాటను ప్రభ అద్భుతంగా పాడింది. ఆమె పాడిన ప్రతీ పాట బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దర్శకుడిగా ఇది నా మొదటి చిత్రం. నన్ను నమ్మి ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన తోటి ఆర్టిస్టులందరికీ థాంక్స్. నేను ఇంత వరకు పని చేసిన దర్శకులందరి టెక్నిక్స్‌ను ఇందులో వాడాను. ఈ సినిమా కోసం నా బెస్ట్ ఇచ్చాను అని అనుకుంటున్నాను. మూవీ గురించి నేను ఎక్కువగా చెప్పను. ఈ చిత్రాన్ని చూసిన తరువాత ఆడియెన్స్ మాట్లాడతారు. మా నాన్న జీకే రెడ్డి గారి వల్లే నేను ఇక్కడ నిలబడగలిగాను. 'పందెంకోడి' మూవీని ఆయనే పట్టుబట్టి తెలుగులో రిలీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఇప్పుడు దర్శకుడిగా మీ ముందుకు రాబోతోన్నాను. నన్ను ప్రభావితం చేసిన అర్జున్ గారికి, ఆర్జీవీ గారికి థాంక్స్. గత 22 ఏళ్లలో 35 చిత్రాలు చేశాను. ఇంత వరకు నన్ను అభిమానించిన, ఆదరించిన ప్రేక్షకదేవుళ్లకు థాంక్స్. 'మకుటం' ఎలా ఉంది అనేది నేనే ఆడియెన్స్ వద్దకు వచ్చి తెలుసుకుంటాను. 'మకుటం' చిత్రం విజయం సాధించాలని అందరూ కోరుకుంటున్నారు. ఓ మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తాను' అని అన్నారు.

×అంజలి మాట్లాడుతూ× .. "మదగదరాజా' తరువాత విశాల్‌తో కలిసి 'మకుటం' చేశాను. అప్పుడు విశాల్ హీరో.. ఇప్పుడు దర్శకుడు కూడా. ఇందులో నేను ఓ మంచి, పవర్ ఫుల్ రోల్‌ను పోషించాను. విశాల్ నా పాత్రను గొప్పగా తీశాడు. విశాల్‌తో నాకు 15 ఏళ్ల బంధం ఉంది. ఆయన చాలా మంచి వ్యక్తి. ఆయనకు 'మకుటం'తో హీరోగా, దర్శకుడిగా పెద్ద విజయం దక్కాలి. ఈ మూవీ కోసం విశాల్ ఎంతో కష్టపడ్డారు. ఆయన పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం రావాలని కోరుకుంటున్నాను. ఆర్‌బీ చౌదరి బ్యానర్‌లోని 99వ సినిమాలో నేను హీరోయిన్‌గా నటించడం ఆనందంగా ఉంది. జీవీ ప్రకాష్ మ్యూజిక్ ఎప్పుడూ బాగుంటుంది. ఈ చిత్రంలోని 'నచ్చాకే వచ్చేరా' పాట నాకెంతో ఇష్టం. ఈ పాట పెద్ద హిట్ అవుతుంది. 'మకుటం' పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.

×జితన్ రమేష్ మాట్లాడుతూ..× 'విశాల్ మాకు ఎన్నో ఏళ్ల నుంచి తెలుసు. మా ఇంట్లో వ్యక్తిలా, సొంత అన్నలా ఉంటాడు. జీవీ ప్రకాష్ పట్టిందల్లా బంగారం అవుతుంది. మా 'మకుటం' మ్యూజిక్ కూడా పెద్ద హిట్ అవుతుందని అనుకుంటున్నాను. విశాల్ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం కాబోతోన్నాడు. అన్నీ తానై విశాల్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. 99వ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న ఈ చిత్రం పెద్ద విజయం కానుంది. వందో ప్రాజెక్ట్ అనేది మా నాన్న గారికి ఎంతో స్పెషల్. ఆయన కోరికను మేం నెరవేర్చుతాం. వంద కాదు రెండొందల ప్రాజెక్టులు చేసి ఆయన లెగసీని కంటిన్యూ చేస్తామ'ని అన్నారు.

×నటుడు అజయ్ మాట్లాడుతూ× .. 'విశాల్ గారితో 20 ఏళ్ల క్రితం 'భయ్యా' అని ఓ మూవీని చేశాను. మళ్లీ ఇప్పుడు 'మకుటం' చేస్తున్నాను. దర్శకుడిగా విశాల్ ఎలా చేస్తారా? అని అనుకున్నాను. ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేశాను. ఆయన ఈ చిత్రంతో అద్భుతం క్రియేట్ చేయబోతోన్నారు' అని అన్నారు.

×నటి ఝాన్సీ మాట్లాడుతూ× .. "నన్ను తమిళంలో పరిచయం చేస్తున్న విశాల్ గారికి థాంక్స్. సూపర్ గుడ్ ఫిల్మ్స్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. హీరోగా, దర్శకుడిగా అన్ని రకాలుగా విశాల్ ఈ చిత్రంతో అద్భుతం చేశారు. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. అంజలితో పని చేయడం ఆనందంగా ఉంది. ఇది మనందరి సినిమా. 'మకుటం' మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×సింగర్ ప్రభ మాట్లాడుతూ× .. "మకుటం'లో ఇంత మంచి పాటను పాడే అవకాశం ఇచ్చిన విశాల్ సర్‌కి, జీవీ ప్రకాష్ గారికి థాంక్స్. నేను ప్రైవేట్ ఆల్బమ్స్‌కి పాటలు పాడుతుంటాను. మొదటి సారిగా సినిమాకి పాడటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

ఇడుపు కాయితం మూటీ టైటిల్‌పై రచ్చ

టైటిల్ మార్చేది లేదన్న దర్శకుడు బన్నీవాసు




ఒక సినిమా విడుదలైన తర్వాత అందులోని పాత్రలు, సన్నివేశాలు, సంభాషణలపై చర్చ.. వివాదాలకు దారి తీయడం ఇప్పటివరకూ చూశాం. ఇటీవల కాలంలో టైటిల్‌తోనే చర్చకు దారితీసిన మూవీ 'ఇడువు కాయితం'. సోషల్ మీడియాలో పనిగట్టుకుని కొందరు పెట్టిన పోస్టులు వివాదానికి దారితీశాయి. సినిమా భాష, యాస, టైటిల్స్ విషయంలో రెండు వర్గాలుగా విడిపోయి.. ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలకు దిగారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాత బన్ని వాస్ స్పందించారు. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదని, కథను బట్టే టైటిల్ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వివాదం నేపథ్యంలో టైటిల్, కథను మార్చే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఏ సినిమాకైనా కథ, దాని నేపథ్యం బట్టే టైటిల్ ఉంటుంది. దీనిపై ఇక చర్చ అనవసరం. షూటింగ్ పూర్తయి విడుదలైన తర్వాత సినిమానే మాట్లాడుతుంది. ఆంధ్రా, తెలంగాణ ఎవరైనా సరే సినిమా నచ్చితేనే చూస్తారు. నచ్చకపోతే చూడరు. నేను చేయాల్సింది సినిమాను బాగా తీయడంపై దృష్టి పెట్టడమే. ప్రస్తుతం ఈ వివాదం వల్ల సినిమాకు కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవం. రేపు సినిమా బాగుంటే అన్నీ సర్దుకుంటాయి. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదు. నాకు పూర్తి నమ్మకం ఉంది. దర్శకుడు వచ్చిన ప్రాంతం, చూసిన వాస్తవ సంఘటనల నుంచి రాసుకున్న కథ ఇది అన్నారు. ప్రియదర్శి, నాగదుర్గ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి వంశీరెడ్డి దొండపాటి దర్శకుడు. ఇడుపు కాయితం అంటే విడాకుల పత్రం.. భార్యాభర్తలు విడిపోవడానికి పెద్దల సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పంద పత్రం. ఇప్పుడు దంపతులు విడిపోవాలనుకుంటే కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు.

ఇరుముడి కట్టు పాట 29న విడుదల

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ డ్రామా 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'ఇరుముడి కట్టు' పాటను జూన్ 29వ తేదీన ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఈ ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, విష్ణుశర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో రవితేజ సరికొత్త డివోషనల్ లుక్‌లో కనిపించనున్నారు. ఒక తండ్రి, కూతురి మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్, అయ్యప్ప స్వామి మాల ధారణ ద్వారా ఒక వ్యక్తి జీవితంలో వచ్చే ఆధ్యాత్మిక మార్పుల చుట్టూ ఈ కథ తిరగనుంది. రవితేజ కెరీర్‌లోనే ఇదొక విభిన్నమైన చిత్రంగా నిలవబోతోంది.



రంభ ఊర్వశి మేనక' మూవీ ఆకట్టుకునే ఫస్ట్ లుక్



విభిన్నమైన కథలు, మంచి కంటెంట్ చిత్రాలతో ఎప్పటికప్పుడు తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటూ వస్తున్న కామెడీ కింగ్ అల్లరి నరేష్, తనను స్టార్ హీరోగా నిలబెట్టిన కామెడీ జానర్‌లో మరోసారి సందడి చేయడానికి సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న 65వ చిత్రం చఔజీతీవబష్ట65కు చంద్ర మోహన్ చింతాడ దర్శకుడు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫాంటసీకి వినోదాన్ని జోడిస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రానికి "కామెడీ గోస్ కాస్మిక్" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌ను ఇచ్చారు. ఈ చిత్రం మ్యాజికల్ ట్విస్టులు, వినోదభరితమైన సంఘటనలతో సరికొత్త థియేట్రికల్ అనుభూతిని అందించబోతుంది.

అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్‌తో ఈ చిత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది ఇంతకు ముందెన్నడూ చూడని రీతిలో అద్భుతమైన వినోదాన్ని పంచే ఫాంటసీ కామెడీ చిత్రంగా వుండబోతుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అల్లరి నరేష్ స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఆయన స్వర్గలోకపు మెట్లపై కూర్చుని, చేతిలో కలం, 'రంభ, ఊర్వశి, మేనక' పేర్లు రాసి ఉన్న పేపర్ పట్టుకుని ఉండగా, పైన మేఘాల మధ్య అప్సరసలు కనిపిస్తున్నారు. డివైన్ ఎలిమెంట్స్, హాస్యంతో కూడిన ఈ క్రియేటివ్ డిజైన్, ఫాంటసీ, వినోదం, అల్లరి నరేష్ మార్క్ కామెడీ కలగలిసిన ఒక ప్రత్యేకమైన 'కాస్మిక్ ఎంటర్‌టైనర్' అందించబోతోంది.

ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, నరేష్ వి.కె., శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ఇతర ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరంతా తమ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేందుకు సిద్ధమవుతున్నారు.

అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు, రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహించగా, చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తుండగా, చోటా కె. ప్రసాద్ ఎడిటింగ్. అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ ఫాంటసీ ప్రపంచాన్ని అద్భుతంగా తెరపైకి తీసుకురావడానికి చిత్ర బృందం కృషి చేస్తోంది.

వినూత్నమైన టైటిల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్, ఆసక్తికరమైన ఫాంటసీ-కామెడీ కథాంశంతో 'రంభ ఊర్వశి మేనక' ఇప్పటికే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: అల్లరి నరేష్, వెన్నెల కిషోర్, నరేష్ వీకే, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్

Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844